ప్రజాశక్తి

మంగళవారం 26 ఆగస్టు 2025

8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

బాధితులతో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు

బుడమేరు భయం ఇంకా వీడలేదు... బాధితుల జీవితాలు కోలుకోలేదు....

వరద బాధిత ప్రాంతాల్లో సిపిఎం నేత బాబురావు పాదయాత్ర

బుడమేరు బాధితుల గాయాలు ఇంకా మానలేదు. వారి జీవితాలు కోలుకోలేదు. దెబ్బతిన్న వ్యాపారాలకు నష్టపరిహారం అందలేదు. వేలాది ఇళ్ల మరమ్మతులు నోచుకోలేదు. ఇటీవల వచ్చిన వరదలతో జనం భయంతో సామాన్లు సర్దుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కంటిమీద కునుకు లేని రాత్రుళ్లు గడపాల్సి వస్తోంది. బుడమేరుకు వరదలు వచ్చి ఏడాదైనా ముంపు నివారణ చర్యలు చేపట్టక పోవటంతో ప్రభుత్వంపై ప్రజలు నమ్మకం, విశ్వాసం కలగడంలేదు. దీంతో బాధితులు ఆందోళనకు సిద్ధపడుతున్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర వర్గ సభ్యులు సిహెచ్. బాబురావు తదితరులు సోమవారం బుడమేరు వరద బాధిత ప్రాంతాలైన అజిత్ సింగ్ నగర్, పాయకాపురం తదితర ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించారు. ఈయాత్రలో బాబురావు, సిపిఎం నేతలు బి.రమణరావు, కే.దుర్గారావు తదితరులు పాల్గొని పలు ప్రాంతాల్లో బాధితులను కలుసుకొని వారి గోడు విన్నారు. పలుచోట్ల సభలు నిర్వహించారు. బాధితుల కష్టాలు తెలుసుకున్నారు. సంవత్సరం గడిచినా వరద గాయాలు మానలేదు. ప్రజల కష్టాలు తీరలేదు. ఇంకా జనం వరద భయంలోనే బతుకుతున్నారు. చిన్న వర్షం పడితేనే వరద వస్తుందని ఆందోళన చెందుతున్నారు.

(పూర్తి వివరాలు 8లో)

మచిలీపట్నం కలెక్టరేట్ వద్ద, విజయవాడ నగర పాలక సంస్థ వద్ద ధర్నా నిర్వహిస్తున్న వికలాంగులు; విజయవాడ కలెక్టరేట్ వద్ద నిరసన (కింద)

మా జీవితాలతో చెలగాటాలొద్దు

- వికలాంగుల ధర్నాల్లో నేతలు
- పింఛన్ల తొలగింపు ఆపాలని డిమాండ్
- ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతిపత్రాలు అందజేత

ప్రజాశక్తి - విజయవాడ : వికలాంగుల పెన్షన్లు రద్దు చేసి వారి జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతోందని పలువురు నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనర్హుల పేరుతో అర్హులు పింఛన్ల తొలగింపు ఆపాలని డిమాండ్ చేస్తూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి) ఆధ్వర్యాన సోమవారం విజయవాడ, మచిలీపట్నంలో నిరసన కార్యక్రమాలు జరిగాయి. ఈసందర్భంగా నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో అనర్హులు పెన్షన్ పొందుతున్నారని చెప్పి రీవెరిఫికేషన్ పేరుతో కూటమి ప్రభుత్వం అర్హుల పెన్షన్లు తొలగించడం దారుణమన్నారు. వికలాంగులైన విద్యార్థులకు, నిరుద్యోగులకు అంగవైకల్య శాతం తగ్గిస్తున్నారని, దీంతో భవిష్యత్తులో వారు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులకు పెన్షన్ కోత విధించకుండా చూడాలని డిమాండ్ చేశారు. వికలాంగుల జీవనాధారం పెన్షన్ డబ్బులేనని, పెన్షన్ లేకపోతే వారు బతకడం కష్టమని అన్నారు. అర్హులందరికీ పెన్షన్లు కొనసాగించాలని, విద్యార్థులకు, నిరుద్యోగులకు ఉన్న పర్సంటేజిని తగ్గించకుండా వారి భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేశారు. పెన్షన్లు పోయిన వారికి మళ్లీ రీవెరిఫికేషన్‌కు అప్పీల్ చేసుకోమంటున్నారని, ఈ రీవెరిఫికేషన్ ప్రక్రియ ఆలస్యం కాకుండా త్వరగా పూర్తిచేసి న్యాయం చేయాలన్నారు. రీవెరిఫికేషన్‌కు హాజరైన వారికి హాజరైనట్లు రసీదు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలవుతున్నా కొత్తగా వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలు తదితరులకు పెన్షన్లు మంజూరు చేయకుండా మోసగిస్తోందని విమర్శించారు. వికలాంగుల పెన్షన్లు రద్దు చేసి సంపదను సృష్టిస్తారా అని ప్రశ్నించారు. తొలగించిన వికలాంగుల పెన్షన్లను వెంటనే పునరుద్ధరించాలని, పెన్షన్లు రద్దు చర్యలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. కొత్త పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని కోరారు. వికలాంగులకు అన్యాయం జరిగితే రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. విజయవాడ నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నగర కన్వీనర్ సిహెచ్, దుర్గారావు, సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు, ఎంపిఆర్‌డి నాయకులు అప్పారావు, అప్పల నరసమ్మ, సుశీల పాల్గొన్నారు. అలాగే విజయవాడ కలెక్టరేట్ వద్ద జరిగిన నిరసనలో వైసిపి వికలాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు పులిపాటి దుర్గారెడ్డి, వెంకటరెడ్డి, గొర్ల గోవింద్, ఎం.శ్రీనివాస్ రెడ్డి, శ్రీరాజ్ పాల్గొన్నారు. మచిలీపట్నంలోని కలెక్టరేట్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి) కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎస్.నారాయణ, వైసిపి వికలాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు కిరణ్ రాజు, జిల్లా నలుమూలల నుండి వచ్చిన వికలాంగులు పాల్గొన్నారు. ముందుగా విజయవాడ, మచిలీపట్నం కలెక్టరేట్లు, విఎంసి ప్రధాన కార్యాలయాల్లో జరిగిన ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)ల్లో ఆయా సంఘాల నేతలు వినతిపత్రాలు అందజేశారు.

సదస్సులో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు

కార్మికహక్కుల పరిరక్షణకు ఐక్య పోరాటాలు

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లు, పరిశ్రమల యజమానుల లాభాల కోసం కార్మిక చట్టాలు, హక్కులను నిర్వీర్యం చేస్తున్నాయని సిఐటియు అఖిల భారత అధ్యక్షులు కె.హేమలత, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు అన్నారు. కార్మికులు, కష్టజీవులు హక్కుల పరిరక్షణకు ఐక్యపోరాటాల స్థాయిని తీవ్రతరం చేయడం ద్వారానే ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టగలమని తెలిపారు. పోరాడి సాధించుకున్న చట్టాలు, హక్కులను కాపాడుకోగలమని పేర్కొన్నారు. సిఐటియు కృష్ణాజిల్లా 12వ మహాసభ సన్నాహకంలో భాగంగా 'కార్మికుల , ఉద్యోగుల ముందున్న సవాళ్లు- పరిష్కారాలు' అంశంపై కె.మధుసూధనరావు స్మారకోపన్యాసాన్ని మచిలీపట్నం శుభం కళ్యాణమండపంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె. హేమలత ప్రధానోపన్యాసం చేశారు. సిహెచ్ నరసింగరావు మాట్లాడుతూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో ఫ్యాక్టరీల్లో ప్రమాదాలు పెరిగిపోయాయన్నారు. నిర్లక్ష్యంతో ప్రమాదాలు జరిగి కార్మికులు ప్రాణాలు కోల్పోయినా యజమాన్యాల

(మిగతా 2లో)

వరద తగ్గుముఖం

ఇన్‌ఫ్లో 3,19,303 క్యూసెక్కులు.. సముద్రంలోకి 3 లక్షల క్యూసెక్కులు విడుదల

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ప్రకాశం బ్యారేజీ వద్ద కష్ణా నది వరద ప్రవాహం తగ్గుముఖం పట్టింది. పులిచింతల ప్రాజెక్టు నుంచి బ్యారేజీకి 3,19,303 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతుండగా, కృష్ణా తూర్పు, పశ్చిమ ప్రధాన కాల్వలకు 18,403 క్యూసెక్కులను విడుదల చేశారు. కాగా 3,00,900 క్యూసెక్కుల నీటిని బ్యారేజీకి చెందిన 69 గేట్లను ఎత్తి సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజీ వద్ద 12 అడుగుల నీటిమట్టం కొనసాగుతోంది. ఎగువ రాష్ట్రాల జలాశయాల నుంచి వరద ప్రవాహంతోపాటు జిల్లాలో ప్రవహిస్తున్న వాగుల ఉధతి తగ్గడంతో బ్యారేజీ వద్ద వరద ప్రవాహం స్వల్పంగా తగ్గుముఖం పట్టిందని ఇరిగేషన్ అధికారులు ప్రకటించారు.

విజయవాడలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న మంత్రి నాదెండ్ల

స్మార్ట్ రేషన్ కార్డులు జారీ

వార్త మెయిన్‌లో

చేనేత వస్త్ర ప్రదర్శనను ప్రారంభిస్తున్న సుచిత్ర ఎల్ల

చేనేతకు ప్రపంచ వ్యాప్త గుర్తింపు తెస్తాం : సుచిత్ర ఎల్ల

వార్త మెయిన్‌లో

సన్మాన కార్యక్రమంలో కళాకారులు

ఆకట్టుకున్న సత్య హరిశ్చంద్ర

విజయవాడ : శ్రీ అభినయ కళావేదిక (నెక్కలం గొల్లగూడెం) ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం స్థానిక కౌతా పూర్ణానంద కళావేదికలో రెండు నాటక ప్రదర్శనలు జరిగాయి. సత్య హరిశ్చంద్ర నాటకంలో (అడవి సీను) హరిశ్చంద్ర పాత్రలో పిసాంబశివరావు, చంద్రమతిగా ఎన్ సత్యకుమారి, నక్షత్రకుడుగా ఎస్ గోవర్ధన మెప్పించారు. రెండో ప్రదర్శనగా శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర నుండి మొదటి భాగం ప్రదర్శించారు. బ్రహ్మం పాత్రలో ఎన్ సీతారామయ్య, సిద్దయ్యగా ఎన్ శివశంకరరావు, ఆదంబిగా ఎన్.సత్యకుమారి, పీర్ సాహెబ్ గా పి.రాంబాబు, ఏకాంబరాచార్యులు, పోతులూరయ్య పాత్రల్లో కే శ్రీనివాసరావు, గోవిందయ్యగా ఈ.శ్రీనివాసరావు రాణించారు. గజగంటి శ్రీనివాసరావు నిర్వహణలో ఈ సందర్భంగా ప్రముఖ నటులు గుమ్మడి జీవన్ కుమార్, అగురు త్రినాథ్ నాయుడు, బూసిరెడ్డి, మోత్రు ఆంటోనీ, జీవీ రంగారెడ్డిలను సన్మానించారు. ఈ రెండు నాటకాలకు బొత్స సూర్యనారాయణ సంగీతం, క్లారినెట్: కోటేశ్వరరావు, తబల: ఎం వెంకటేశ్వరరావు సహకరించారు. ముఖ్య అతిథులుగా మోడీ ఆంజనేయులు,, నిమ్మగడ్డ ఏసుపాదం, కే పరబ్రహ్మాచారి, కొమ్మినేని సాంబశివరావు, ఎంపిటిసి సభ్యుడు శ్రీనివాసరావు తదితరులు విచ్చేశారు.

అలరించిన భక్తకన్నప్ప

గాంధీనగర్ విహెచ్ గ్రంథాలయంలో సోమవారం శ్రీకాళహస్తీశ్వర మహాత్మ్యం (భక్తకన్నప్ప) నాటకం విశేషంగా ఆకట్టుకుంది. ఇందులో తిన్నడుగా పి శ్రీనివాసరావు, రుద్రుడుగా వేంపాటి రమేష్, కోయ నాయకుడుగా కె జెజిబాబు, కైలాసనాథశాస్త్రిగా కె ఎస్ ఆర్ కష్ణ ప్రసాద్, కాశీగా జి నాగేశ్వరరావు, శేషయ్యశెట్టిగా మల్లేశ్వరరావు, నారాయణయ్యగా నాగరాజు, నీల పాత్రలో అమత వర్షిణి, మనోరంజితం పాత్రలో జి లక్ష్మి రాణించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సజనాత్మక సాంస్కతిక సమితి సౌజన్యంతో విక్కీ కల్చరల్ అసోసియేషన్ (విజయవాడ) వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రదర్శనలకు ఆర్గనైజర్ గా ప్రత్తిపాటి శ్రీనివాసరావు వ్యవహరించారు. ఈ నాటకానికి ముందు సత్యహరిశ్చంద్ర నాటకంలోని కొన్ని భాగాలను ప్రదర్శించారు. హరిశ్చంద్రుడుగా డివి రావు, శ్రీనివాసరెడ్డి, చంద్రమతిగా విజయరాణి, నక్షత్రకుడుగా ఎస్ కే బుజ్జి నటించారు. సిహెచ్ నాగేశ్వరరావు (హార్మోనియం), రాము (డోలక్), శ్రీనివాసరావు (మేకప్) నేపథ్యంలో సహకరించారు.

రజకులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

ఎపి రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కరయ్య డిమాండ్

విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో రజక వృత్తిదారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యాన విజయవాడ మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో భాస్కరయ్య మాట్లాడుతూ వత్తిదారులు, బిసిలకు సామాజిక రక్షణ చట్టం తీసుకొస్తామని చెప్పినా కేవలం మంత్రుల సబ్‌కమిటీ ఏర్పాటుతో సరిపెట్టారని విమర్శించారు. జీవో నెంబర్ 27 ప్రకారం రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వేలాది దోబీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జీవో నెంబర్ 26 ప్రకారం రజక సంక్షేమ కమిటీలు ఏర్పాటు చేసి కలెక్టర్ల అధ్యక్షతన ప్రతి మూడు నెలలకొకసారి రజకుల సమస్యలపై చర్చించాలని డిమాండ్ చేశారు. ఇస్త్రీ చేస్తున్న వత్తిదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేయడంలేదని, రజక వత్తిదారులకు 50 ఏళ్లకే పింఛన్లు ఇస్తానని చెప్పిన మాట నెరవేర్చడంలేదని విమర్శించారు. ప్రభుత్వం కాంట్రాక్టుదారులకు, ధనవంతులకు వృత్తిని అప్పగించి రజక వత్తిదారులను కూలీలుగానే ఉంచేందుకు ప్రయత్నిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రజకులపై దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోయాయని, వృత్తిదారులపై అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

విజయవాడ నగరంలో రజక వత్తిదారులకు 11 దోబీ గాట్లు ఉన్నా అవి వత్తి చేసుకునేందుకు అనుకూలంగా లేవన్నారు. నీటి సౌకర్యం, అధునాతన యంత్ర పరికరాలు లేవని తెలిపారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల వద్ద ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన నిరసనలు కూటమి ప్రభుత్వానికి ఓ హెచ్చరిక లాంటిదన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. సంఘం ఎన్‌టిఆర్ జిల్లా కన్వీనర్ చిక్కవరపు వెంకట రెడ్డయ్య మాట్లాడుతూ రజకుల అభివద్ధి, సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరిస్తోందన్నారు. పేద రజకులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, వృత్తి చెరువులపై రజకులకే పూర్తి హక్కు కల్పించాలని కోరారు. ధర్నా అనంతరం డిఆర్ఒకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమాల్లో సంఘం విజయవాడ నగర అధ్యక్షులు లింగాల నిర్మలమ్మ, నాయకులు పి.జగన్, పార్వతి, దుర్గ భవాని, లింగాల శివపార్వతి, బేబీ సరోజిని, సత్యనారాయణ, శ్రీనివాసులు, మోహన్, రాజు, సుబ్బులు, రవణమ్మ, రాణి పాల్గొన్నారు.

బాలల అభ్యున్నతికి బాలోత్సవం అండ

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : పరిసరాలను, పరిణామాలను శాస్త్రీయ దక్పథంతో అధ్యయనం చేస్తూ.. మంచిని మాత్రమే గ్రహించి... విద్యాబుద్ధులు క్రమశిక్షణతో నేర్చుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి అమరావతి బాలోత్సవం కృషి చేస్తోందని వక్తలు పేర్కొన్నారు. అమరావతి బాలోత్సవం హైస్కూల్ స్థాయిలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీల విజేతలకు సోమవారం మండలంలోని నున్న గ్రామంలో బహుమతి ప్రదానం జరిగింది. జిల్లా పరిషత్ హైస్కూల్లో హెడ్ మాస్టర్ (ఫుల్ టైమ్ ఇన్చార్జ్) ఎస్.రవిప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బాలోత్సవం సాంస్కతిక విభాగం ఆర్గనైజర్ జి.వి.రంగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు మెమొంటోలు, సర్టిఫికెట్లు అందించారు.

ఈకార్యక్రమంలో అధ్యాపకులు ఎం.అన్నపూర్ణ, ఎం.వి.సుబ్బారావు, నాగేశ్వరరావు, గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు. శ్రీచైతన్య టెక్నో స్కూల్లో జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో హెడ్మాస్టర్ చింతం కిరణ్ కుమార్, విజయరాజు, విల్సన్, శిరీష తదితరులు కూడా పాల్గొన్నారు. కెనడీ హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో హెడ్ మిస్ట్రెస్ ఎన్.రత్నకుమారి, స్టాఫ్ శ్రీవల్లి, దివ్య, పి.సురేష్ తదితరుల సమక్షంలో విజేతలకు రంగారెడ్డి మెమెంటోలు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

కార్మిక హక్కుల పరిరక్షణకు ఐక్య పోరాటాలు

(మొదటి పేజీ తరువాయి)

శిక్షలు లేకుండా తప్పించుకోగలుగుతున్నాయని అన్నారు. కమిషన్ల కోసమే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి గనులు గురించి మాట్లాడని పాలకులు మిట్టల్ కంపెనీకి గనులు అడుగుతున్నారని, కారుచౌకగా కార్పొరేట్ కంపెనీలకు భూములు అప్పగిస్తున్నారని అన్నారు. కృష్ణాజిల్లా కార్మిక ఉద్యమ బలోపేతానికి మధుసూధనరావు చేసిన కృషి మరవలేనిదని, ఆయన జ్ఞాపకార్ధం ప్రతి సంవత్సరం అగస్టు 28వ తేదీన కార్మికులు, ఉద్యగుల సమస్యలపై సెమినార్ నిర్వహించాలని జిల్లా కమిటీ నిర్ణయించడం అభినందనీయమన్నారు. ఈ సెమినార్ నిర్వహణకు రాష్ట్ర కమిటీ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. తొలుత మధుసూధనరావు చిత్రపటానికి నేతలు పూలమాలుల వేసి నివాళులర్పించారు. సిఐటియు సీనియర్ నాయకులు ఎస్.ధనుంజయ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నరసింగరావు, జిల్లా అధ్యక్షులు కళ్లెం వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు వై.నరసింహారావు, ఎల్ఐసి యూనియన్ నాయకులు కిషోర్, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పర్చూరి ధనశ్రీ, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎ.రమాదేవి, సిఐటియు జిల్లా, నగర నాయకులు బూర సుబ్రహ్మణ్యం, చిరువోలు జయరావు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ నందిగామ 16వ అదనపు న్యాయస్థానం జిల్లా జడ్జి వారి కోర్టులో
OS 23/2024

Between:
నల్లాని భాను ...వాది
మరియు
నల్లాని జానకమ్మ 4 వగైరాలు ....ప్రతివాదులు
To
1వ ప్రతివాది నల్లాని జానకమ్మ W/o late నరసింహారావు, ముప్పాళ్ళ గ్రామం, చందర్లపాడు మండలం, ఎన్టీఆర్ జిల్లా.
2వ ప్రతివాది నల్లాని శ్రీనివాసరావు S/o late నరసింహారావు, ముప్పాళ్ళ గ్రామం, చందర్లపాడు మండలం, ఎన్టీఆర్ జిల్లా.
3వ ప్రతివాది నల్లాని ప్రమీల W/o శ్రీనివాసరావు, ముప్పాళ్ళ గ్రామం, చందర్లపాడుమండలం, ఎన్టీఆర్ జిల్లా.
4వ ప్రతివాది నల్లాని వినోద్ బాబు, S/o శ్రీనివాసరావు, ముప్పాళ్ళ గ్రామం, చందర్లపాడు మండలం, ఎన్టీఆర్ జిల్లా.
5వ ప్రతివాది నల్లాని సతీష్ , తండ్రి శ్రీనివాసరావు, ముప్పాళ్ళ గ్రామం, చందర్లపాడు, ఎన్టీఆర్ జిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాదులైన మీపై నందిగామ 16వ అదనపు జిల్లా కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. వాది, ప్రతివాదులైన మీ అందరికీ ఎన్నిసార్లు నోటీసులు పంపిన మీరు తీసుకోనకుండా కాలాయాపన చేసి యున్నారు. శ్రీ కోర్టు వారు 1 నుండి 5 వరకు ప్రతి వాదులందరికీ పబ్లికేషన్ ఆర్డర్ ఇచ్చియున్నారు. శ్రీ కోర్టు వారి అనుమతితో పబ్లికేషన్ ఇచ్చి వాయిదా తేది 12- 9 -2025వ తేదీన ఉదయం 10:30 కు హాజరు కావాల్సి ఉన్నది. వాయిదా తేదీన మీ ప్రతివాదులు ఐదుగురు మీరు గాని మీ తరపున న్యాయవాది గారి వారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయవలసిందిగా కోరుచున్నాము. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును అని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

//శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో//
వాయిదా తేదీ:12- 9- 2025

నంద్రు శ్రీరామమూర్తి,
వేల్పుల స్వామి,
న్యాయవాదులు
నందిగామ.
నందిగామ
ది.23-8-2025 సెల్ నెం: 770 233 4556

ప్రకటన

నా క్లయింటు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అయోధ్యనగర్ బ్రాంచి మేనేజర్ గారి అనుమతి పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా.
శ్రీమతి నల్లారెడ్డి వెంకటలక్ష్మి, భర్త: రామాంజనేయులు గారు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అయోధ్యనగర్ బ్రాంచి వద్ద ఋణము పొందగోరుచున్నారు. ఇందుమూలముగా వారి స్థిరాస్తికి సంబంధించిన లింకు డాక్యుమెంట్ నెం. 3376/1958 పోయినవి కావున వీరు పోలీసు కంప్లయింట్ ఇచ్చినారు పోలీసు వారు ది. 19.08.2025 Not Trace Certificate ఇచ్చినారు. కావున అది ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది అడ్రసులో వారం దినములలోపు తెచ్చి ఇవ్వగలరు మరియు ఆక్షేపణలు ఏమైన ఉన్న తెలియజేయ కోరుచున్నారు. పై స్థిరాస్తి పై ఎటువంటి ఆక్షేపణలు గడువులోపు రానీ ఎడల పై స్థిరాస్తిని నిర్వివాద ఆస్తిగా భావించి దినిని తనఖాగా ఉంచి. ఋణము మంజూరుచేయును. తరువాత వచ్చు క్లయిములు మా క్లయింట్‌ను బైడోవర్ చేయజాలవు.
సెటిల్ చేయు ఆస్థి షెడ్యూలు: కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రారు పరిధిలో చేరిన గాంధీనగర్ సబ్-రిజిష్ట్రారు వారి యిలాకా, విజయవాడ అర్బన్ మండలం, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేరిన విజయవాడ టౌన్, కేదారేశ్వరపేటలో వున్నటువంటి మున్సిపల్ వార్డు: 20రు, రెవిన్యూ వార్డు: 86, బ్లాక్ నెం. 4రు, ఎన్.టి.ఎస్.నెం. 26రు దాఖలా చ.గ. 270లు అక్షరాలా రెండు వందల డెబ్బది చదరపు గజములు. అనగా చ.మీ 226.8 ర్లు స్థలము, సదరు స్థలములో డోర్. నెం.18-7-76 రు కు సరియైన కొత్త డోర్ నెం. 18-7-906 కలిగిన శిథిలావస్థలో వున్నటువంటి ఆర్.సి.సి బిల్డింగ్ వగైరా కలిగిన ఆస్థికి హద్దులు. తూర్పు: తాడేపల్లి మల్లిఖార్జునరావు గారి ఆస్థి, దక్షిణం: మున్సిపల్ రోడ్. పడమర: షేక్ సయ్యద్ సాహెబ్ గారి ఆస్థి, ఉత్తరం: మ్యాంగో మార్కెట్ అసోసియేషన్ వారి ఆస్థి హద్దు.

ఇట్లు
యం.డి ప్రభాకర్, M.Com, LL.M.,
న్యాయవాది,
డి.నెం.31-16-30, బుల్లెమ్మ వీధి,
మాచవరం, విజయవాడ-520004.
ఫోన్: 9290055959
email: advdurgaprabhakar@gmail.com

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **వక్కంతుల సుశీల,** భర్త : వక్కంతుల రాజజేంద్ర ప్రసాద్, **వయస్సు:** 64సం||లు, **నివాసం:** తక్కెళ్ళపాడు గ్రామం, జగ్గయ్యపేట మండలం, యన్.టి.ఆర్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి :
యన్.టి.ఆర్ జిల్లా, జగ్గయ్యపేట సబ్ రిజిస్ట్రార్‌వారి యిలాకా, జగ్గయ్యపేట మండలం, తక్కెళ్ళపాడు గ్రామపంచాయతీ లిమిట్స్‌లోని తక్కెళ్ళపాడు గ్రామంలోని ఆర్.యస్.నెం.38 దాఖలా య. 0.07 సెంట్లు లేక చ||గ|| 338.8లు స్థలము ఇందులో నాచే నిర్మించబడిన డోర్ నెం.1-33రు, **డాక్యుమెంట్ నెంబరు : 2577/2025,** గల ఆర్‌సిసి డాబా ఇల్లు , కలప, కప్పు, తలుపులు, దర్వాజలు, కిటికిలు, కరెంటు సర్వీసు, యావత్తు వైర్ ఫిట్టింగ్, లెట్రిన్, బాత్‌రూమ్, వగైరాలతో గల స్థిరాస్థికి హద్దులు :**తూర్పు:** వక్కంతుల వెంకటేశ్వరావు ఇల్లు, **దక్షిణము:** ఆర్ & బి రోడ్డు, **పడమర:**బాణావతు రత్తమ్మ గారి స్థలం, **ఉత్తరము:** సిసి రోడ్డు.

రాయపూడి శ్రీనివాసరావు
అడ్వకేట్ & నోటరీ, జగ్గయ్యపేట,సెల్ : 9848412620

ప్రకటన

నా క్లయింట్ గుంటూరుజిల్లా, తాడేపల్లి మండలం, తాడేపల్లి గ్రామ కాపురస్తుడు కోట అడవిరాజు గారి కుమారుడు కోట శ్రీనివాసులు గారు నాకు యిచ్చిన సంజాయిషీ ప్రకారంగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ కు చెందిన Original Gift Deed No. 4066/2010 ది. 20-8-2025 వ తేదీన SRO, Gannavaram వద్ద నుండి గన్నవరం సెంటర్ కు కలర్ జిరాక్సు కాపీ తీయుంచుకొనే నిమిత్తం బైకు మీద తీసుకు వస్తుండగా పడిపోయినవి. ఎక్కడ వెతికినను దొరకలేదు. ఎవరికయినా దొరికిన యెడల ఈ క్రింది మొబైల్ కు తొలియచేయగలరు. Mobile No. 9394649673.

ఇట్లు
కంభంపాటి ప్రతిభారాణి B, A., B.L.
ADVOCATE/NOTARY Regd.No:5649
GANNAVARAM, Krishna District
Ph: 9440644148

మహారాజశ్రీ విజయవాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో
O.S. No. 1089/2023

Between :
శ్రీమతి పెద్దిబొట్ల రాజేశ్వరి, భర్త : సోమసుందర శర్మ, నివాసం :డోర్ నెం. 1-3/27-9/5, మువ్వలవారి వీధి, విద్యాధరపురం, విజయవాడ - 520012 ...వాది
మరియు
కొండూరు సునీల్, తండ్రి : విశ్వేశ్వరరావు, డోర్ నెం. 21-10/3-107ఎ, SRWA-312, 3వ లైన్, సదంజన రెసిడెన్సీ, శ్రీనగర్ కాలనీ, ముత్యాలంపాడు, విజయవాడ - 520011 .... ప్రతివాది

పై నెంబరు దావా వాది మీపై దావా బాకీ క్రింద మీరు వాదిపేరున, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన, విజయవాడ టౌన్, శ్రీనగర్ కాలనీ, 3వ లైన్‌లో గల ఎం.ఎస్.ఎస్. రెసిడెన్సీ పేరు గల అపార్ట్‌మెంట్‌లోని సెకండ్ ఫ్లోర్, ప్లాట్‌నెం. ఎస్.ఎఫ్-2ను వారి పేరున ది. 25-7-2022వ తేదీన తనఖా రిజిష్టర్ చేసినందున సదరు తనఖా బాకీ వసూలు నిమిత్తం పై కోర్టులో దావా దాఖలు చేసి వున్నారు. సదరు దావాలో మీరు ఎట్టి అభ్యంతరాలు వున్న యెడల తెలుపుకునే నిమిత్తం ది. 26-9-2025 వ తేదీ ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, లేక న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించ బడునని తెలియజేయటమైనది.
విజయవాడ.
ది.18-8-2025

ఇట్లు
డాక్టర్ దారా సత్యనారాయణ,
వాది తరపు న్యాయవాది,
కడియాల బుచ్చిబాబు రోడ్డు,
మొగల్‌రాజపురం, విజయవాడ- 520010.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-I, AT: HYDERABAD

I.A.NO:1321 of 2024
in
S.A.NO: 20 OF 2023

Between:
M/s Maxxtoch Imppex Pvt Ltd., & Others ...Applicant
And
SBI & Others ...Respondent
To,
Gunda Gupta
S/o Gunda Venu Gopal Krsihna Murthy, Chintalapadu Village, Chandarlapadu Mandal Krishna District, A.P

Please take notice that my client M/s Maxxtouch Imppex Inida Pvt Ltd., filed the I.A.no: 1321 of 2024 S.A.no. 20 of 2023 against you before the Hon'ble DRT-I Hyderabad and the Hon'ble Tribunal was pleased to order notice and posted the matter on Dt. **08-09-2025 at 11.00 Am** for your appearance and counters. This is for your Information.

PSN.RAVINDRA
A. TANUJA
ADVOCATES
#203 Ashoka Chmber,
Opp Newl MLA Quarters,
Adarsh Nagar, Hyderabad

ఆక్రమణల తొలగింపు అడ్డుకుంటున్న దృశ్యం

పూరిగుడిసెల తొలగింపునకు యత్నం

- అడ్డుకున్న పేదలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : డొంక రోడ్లో పేదల పూరిపాకలు తొలగించేందుకు అధికార యంత్రాంగం ముందుకు రావడంతో ఒక్కసారిగా ఆ ప్రాంత బాధితులు అడ్డుకున్న ఘటన మండలంలోని కాటూరులో సోమవారం చోటుచేసుకుంది.. సేకరించిన వివరాల ప్రకారం కాటూరు గ్రామంలో సుమారు 25 సంవత్సరాల నుండి 20 నిరుపేద దళిత కుటుంబాలు డొంక రోడ్డు వెంట పూరిగుడిసెలు వేసుకొని నివసిస్తున్నారు. ఇటీవల డొంక రోడ్డును అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సీసీ రోడ్డుగా లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించారు. ఈ క్రమంలో ఆ ప్రాంతానికి చెందిన కొందరు వ్యక్తులు రాజకీయ కక్షతో ,కుల వివక్షతో కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఉన్నతాధికారులకు ఆక్రమణ తొలగించాలని సంబంధం లేని వ్యక్తులతో బినామీ సంతకాలు చేసి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న ఉన్నతాధికారులు ఆక్రమణలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని మండల స్థాయి అధికారులను ఆదేశించడంతో సోమవారం కాటూరు పంచాయతీ అధికార యంత్రాంగం ప్రొక్లెయిన్తో ఆక్రమణలు తొలగించేందుకు పూనుకోవడంతో బాధితులు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. ఆగ్రహానికి గురైన స్థానిక పేదలు ఒక్కసారిగా అధికారులపై తిరగబడడంతో చేసేదేమీ లేక ఉన్నతాధికారులకు సమాచారం అందించి అక్కడ నుంచి ప్రొక్లెయిన్తో పలాయనం చిత్తగించారు. అయినప్పటికీ బాధితులు పంచాయతీ కార్యాలయానికి చేరుకొని కార్యదర్శి సుబ్బారావుకు తమకు గూడు దూరం చేయొద్దు.. అంటూ వినతిపత్రం అందజేశారు. ఈ ఆందోళనలో స్థానిక బాధిత కుటుంబ సభ్యులు, స్థానికులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో చవితి ఉత్సవాల సందడి

ప్రజాశక్తి-గన్నవరం : మండలంలోని గ్రామాల్లో వినాయక చవితి సందడి మొదలైంది. మండల పరిధిలోని 28 గ్రామాల్లో వినాయకచవితి ఉత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహిం చేందుకు భక్తులు ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధం గా ఈ ఏడాది వినాయక చవితి ఉత్సవాలకు దాదాపు 100 పందిళ్ళ గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్నారు. పోలీసుల సూచన మేరకు ఆన్లైన్లో అనుమతుల కోసం దరఖాస్తులు చేస్తున్నారు. వినాయకచవితి పండుగ పూజలకు మట్టి వినాయక విగ్రహాలు అందుబాటులో ఉన్నాయి. ఎనికెపాడు, గన్నవరం, ప్రసాదంపాడు ఏరియాలోని దుకాణాల్లో ప్రాంతాల్లో 3, 5 అడుగుల ఎత్తులో మట్టి విగ్రహాలను తయారు చేసి ఉంచారు. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని మట్టి వినాయక విగ్రహాలు మాత్రమే తయారు చేయించామని నిర్వాహకులు తెలిపారు. 3 అడుగుల మట్టి వినాయకుడి విగ్రహం రూ.11 వేలు, 5 అడుగుల విగ్రహం రూ.14 వేలతో పాటు పూజా సామగ్రి కూడా ఇస్తామన్నారు.

యూరియా కొరత సృష్టిస్తే చర్యలు : జెసి

ప్రజాశక్తి-కంకిపాడు : యూరియా సక్రమంగా రైతులకు పంపిణీ చేయాలని ఎట్టి పరిస్థితుల్లోనూ పక్కదారి పట్టకూడదని జిల్లా సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ ఎరువుల డీలర్లను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం సంయుక్త కలెక్టర్.. ఉయ్యూరు ఆర్డిఓ బిఎస్ హేలా షారోన్, గన్నవరం డిఎస్పి సిహెచ్ శ్రీనివాస రావులతో కలిసి సంయుక్తంగా పెనమలూరులోని ఎరువుల దుకాణాలను, గోదాములను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ ఎరువుల దుకాణంలోని యూరియా తదితర ఎరువుల పంపిణీ రికార్డులను, గోదాముల్లో స్టాకు స్థితిగతులను పరిశీలించి వివరాలను సంబంధిత డీలర్ల ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు కావలసినంత యూరియాను సరఫరా చేస్తుందని, యూరియా కొరతను కృత్రిమంగా సృష్టించవద్దని డీలర్లకు సూచించారు. యూరియాను అధిక ధరలకు విక్రయి ంచినా, పక్కదారి పట్టించినా చట్టరీత్యా క్రిమినల్ చర్యలు చేపడతామని హెచ్చరించారు. యూరియాకు మరో ఎరువు జత చేసి అమ్మరాదని స్పష్టం చేశారు. ఈ తనిఖీలో సంయుక్త కలెక్టర్ గన్నవరం వ్యవసాయ సహాయ సంచాలకులు సునీల్, మండల వ్యవసాయ అధికారి శైలజ, తహసిల్దార్ గోపాలకష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే కంకిపాడు మండలంలో వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలో మండల వ్యవసాయ అధికారి ఉషా రాణి, మండల తాసిల్దార్ భవనారాయణ, ఎస్సై సందీప్ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీ చేస్తున్న జెసి గీతాంజలిశర్మ

యూరియా అక్రమంగా నిల్వ ఉంచితే చర్యలు : తహశీల్దార్

ప్రజాశక్తి-ఉయ్యూరు : హెపాల్ సేల్ రిటైల్ ఫెర్టిలైజర్స్ దుకాణాల్లో యూరియా అక్రమ నిల్వలు ఉంటే చర్యలు తీసుకుంటామని మండల తాసిల్దార్ సురేష్ కుమార్ హెచ్చరించారు. సోమవారం పట్టణంలో మండల వ్యవసాయ అధికారి, పట్టణ ఎస్సై, సివిల్ సప్లై అధికారులు తదితరులతో కలిసి పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నాలుగు దుకాణాల్లో యూరియాను గుర్తించిన అధికారులు వారిపై కేసు నమోదు చేశారు.

వ్యవసాయ కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికులు, వివిధ రంగాల ద్వారా ఉపాధి పొందుతున్న శ్రామికులతో కలిపి వ్యవసాయ కార్మిక సంఘాన్ని బలోపేతం చేయాలని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు దడాల సుబ్బారావు పేర్కొన్నారు. సోమవారం బుట్టాయిపేట మహాత్మ జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు సంవత్సరంలో 100 రోజులకు మించి పనులు ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మెట్ట పంటలు సాగువుతున్న చోట మాత్రమే కొంత పని దినాలు ఎక్కువ ఉన్నట్లు చెప్పారు. గ్రామాల వారీగా, మండలాల వారీగా కమిటీలు ఏర్పాటు చేసి సభ్యత్వాలు సేకరించే ప్రక్రియ లో చురుగ్గా పాల్గొనేలా, తద్వారా సభ్యత్వాల సంఖ్య పెంచుకునేలా ఆయా మండలాల బాధ్యులు కషి చేయాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మికులకు, ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాలలో చోటుచేసుకునే ప్రమాదాలు, పాముకాట్లు గురైన సందర్భాలలో ప్రభుత్వం ప్రమాద బీమా, జీవిత బీమా పథకాలు వర్తించే విధంగా నిధులు సమకూర్చి ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పారాబత్తిన పవన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కళ్ళం వెంకటేశ్వరరావు, కోడూరు మండలం నుంచి పోలాబత్తిన మోహన్ రావు, చల్లపల్లి మండలం నుంచి బండారు కోటేశ్వరరావు, గన్నవరం మండలం నుంచి మల్లంపల్లి ఆంజనేయులు, బంటుమిల్లి మండలం నుంచి నాగిశెట్టి చంద్రశేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దడాల సుబ్బారావు

కుక్కలు బాబోయ్...కుక్కలు...

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు మండలంలో వీధి కుక్కలతో జాగ్రత్తగా ఉండవలసిన పరిస్థితులు నెలకొన్నాయి. నీరు, ఆహారం లభించక వీధి కుక్కల ప్రవర్తనలో సమూల మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వీధికుక్కల నియంత్రణకు అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. వాతావరణంలో నెలకొన్న ఉష్ణోగ్రతల ప్రభావంతో తాగేందుకు నీళ్ళు, తినడానికి ఆహారం లభించక పోవడంతో కుక్కల ప్రవర్తన సహజత్వానికి భిన్నంగా ఉంటుంది. గుడ్లవల్లేరు నెహ్రూనగర్లో ఒక పిచ్చికుక్క స్వైర విహారం చేసి బి.రత్నసుధ, కె.రోశమ్మను కరిచి తీవ్రంగా గాయపరిచింది. రెండు గేదలు, ఒక దూడ, ఒక ఆవు కూడా ఈ పిచ్చికుక్క కాటుకు గుర య్యాయి. అలాగే కౌతవరంలో మరొకరు కుక్కకాటుకు గురై చికిత్స పొందుతున్నారు.

అదుపు చేసినా...ఫలితం సున్నా

ఏజేఎల్ నరసింహారావు, గ్రామ కార్యదర్శి (గుడ్లవల్లేరు)

కుక్కలతో గ్రామంలో ఇబ్బందులు ఉన్న మాట వాస్తవమే. వాటిని అదుపు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. కుక్కలను చంపితే నేరమని వాటిని కూడా పట్టించి దూరంగా వదిలేందుకు ప్రయత్నిస్తున్నాం. కాని అవి మళ్లీ తిరిగి వచ్చేస్తున్నాయి. చర్యలు తీసుకున్నా ఫలితం దక్కటం లేదు.

ఉయ్యూరులో విదేశీ సిగరెట్ల పట్టివేత

ప్రజాశక్తి-ఉయ్యూరు : నిషేధిత విదేశీ సిగరెట్ల రవాణా ఉయ్యూరుకు యదేచ్ఛగా సాగుతోంది. గత కొంత కాలంగా ఉయ్యూ రుకు చెందిన నంబూరు సుబ్బారావు గుప్తా ఇతర ప్రాంతాల నుండి లక్షల రూపాయల విలువగల సిగరెట్లను తీసుకువచ్చి ఉయ్యూరు పరిసర ప్రాంతాల్లో అధిక ధరలకు హెపాల్ సేల్గా అమ్మకాలు చేస్తున్నట్లుగా వచ్చిన సమాచారం మేరకు స్టేట్ సేల్స్ టాక్స్ అధికారులు సోమవారం చాకచక్యంగా రవాణా చేస్తున్న కంటైనర్ లారీ తో పాటు నిల్వచేసిన గోదామును సీజ్ చేశారు. ఈ సందర్భంగా స్టేట్ సేల్స్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ సౌమ్య మాట్లాడుతూ జిటిపి ఎల్ స్లైప్పు 70 బాక్సులు, జి టి పి ఎల్ ఫిల్టర్ 19 బాక్సులతోపాటు మరో ఇతర బ్రాండ్ కు చెందిన 12 బాక్సులను మొత్తంగా 91 బాక్సులను సీజ్ చేశామన్నారు. కాగా వాటి యొక్క విలువ ప్రస్తుతం అంచనా వేయలేదని, నివేదిక అనంతరం అపరాధ రుసుంతోపాటు ఇతర చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. స్టేట్ సేల్స్ టాక్స్ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ స్వరూప పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : బహిరంగ మార్కెట్లో యూరియా కొరత తో రైతుల ఇబ్బందులు పడు తున్న నేపథ్యంలో ప్రభుత్వ శాఖల అధికారులు సంయుక్తంగా ఎరువుల దుకా ణాలలో తనిఖీలు చేశారు. సోమవారం వ్యవసాయం, రెవిన్యూ, పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో పెడన పట్టణంలోని కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, సూర్యశ్రీ ఎంటర్ప్రైజెస్, శ్రీ లక్ష్మీ ఎంటర్ప్రైజెస్ ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చారు. ఎరువులు అధిక ధరలకు అమ్మినట్లయితే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీల్లో పెడన ఏవో ఎస్. జెన్నీ, మండల ఇన్చార్జ్ తహసిల్దార్ కూనపురెడ్డి అనిల్ కుమార్, పెడన ఎస్సై సత్యనారాయణ పాల్గొన్నారు.

బాలిక కిడ్నాప్ : పోక్సో కేసు నమోదు

కృత్తివెన్ను : కృష్ణా జిల్లా కృత్తివెన్ను మండలంలో మైనర్ బాలికను బలవంతంగా తీసుకెళ్లి పెళ్లి చేసుకున్న యువకుడి తో పాటు అతనికి సహకరించిన మరో యువకుడిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు కత్తివెన్ను ఎస్ఐ పైడిబాబు ఆదివారం తెలిపారు. దర్యాప్తు పూర్తయిన అనంతరం ఇద్దరినీ రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. 18 ఏళ్లలోపు బాలికలను ప్రేమ పేరుతో వేధించే ఈవ్ టీజర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

కనీస పెన్షన్ రూ. 9వేలు ఇవ్వాలని పెన్షనర్ల ధర్నా

ప్రజాశక్తి-విజయవాడ : ఆల్ ఇండియా కొ ఆర్డినేషన్ కమిటీ, ఏపిఆర్పిఏ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం విజయవాడ పిఎఫ్ కార్యాలయం వద్ద పెన్షనర్లు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వంలోని వివిధ రంగాలకు చెందిన పెన్షనర్లు తమ డిమాండ్లు పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకం గా నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. అనంతరం పిఎఫ్ కార్యా లయం ద్వారా ప్రధాని మోడీ కి, కేంద్ర కార్మిక శాఖ మంత్రి మనసుఖ్ మాండావియా , సెంట్రల్ పిఎఫ్ కమీషనర్కు వినతి పత్రాలు పంపారు. అలాగే ఆర్టిసి యాజమాన్యానికి, త రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకు తమ సమస్య లు తెలపాలని కోరుతూ పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశకు పెన్షనర్లు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు అవనిగడ్డ పున్నారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏపిఆర్పిఏ రాష్ట్ర కమిటీ గౌరవ అధ్యక్షులు అజయ కుమార్ మాట్లాడుతూ గత 10 సంవత్సరా లుగా పెన్షనర్లు తమ డిమాండ్ల సాధన కు అనేక విధాలు గా పోరాడుతున్నా, కేంద్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకుం డా నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తుం దన్నారు. రాష్ట్ర అధ్యక్షులు ఎన్వి శాస్త్రి, కష్ణా జిల్లా కార్యదర్శి పి. శ్రీనివాసరావు, ఆర్టిసి పెన్షనర్స్ కార్య దర్శి బిడిఆర్ రెడ్డి, మెడికల్ రిప్స్ నాయకులు రెడ్డి మాట్లాడారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ధర్నా

ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎన్నికల ముందు రజకులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్లతో సోమ వారం కృష్ణా జిల్లా కలెక్టరేట్ దద్దరిల్లింది. విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ 6,400 కోట్ల రూపాయలు విడుదల చేయాలని, జీవో నెంబర్ 77 ను రద్దుచేసి పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం కలక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రేమ్ కుమార్, ఎస్.సమరం లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపుగా సంవత్సర కాలం కావస్తున్న విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని విమర్శించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డి.కే.బాలాజీ వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కీర్తి,జిల్లా సహాయ కార్యదర్శి బి.పూజిత,మచిలీపట్నం మండల కార్యదర్శి ప్రదీప్,జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్ర అమీర్ ,బషీమ్,జయకర్ సాయి విద్యార్థులు పాల్గొన్నారు.

అలాగే ఎన్నికల ముందు రజకులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రజక వత్తిదారుల సంఘం కృష్ణాజిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి కాటూరి.నాగభూషణం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రజక కార్పొరేషన్కు వెయ్యి కోట్ల నిధులను కేటాయించాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి రజకునికి ఐదువేల పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాలో సంఘ సభ్యులు ఏ.రజనీ కాంత్,తదితరులు పాల్గొన్నారు.

విద్యా రంగ సమస్యల్ని పరిష్కరించాలి

ధర్నాలో ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్నకుమార్

గ్రీవెన్స్‌లో వినతిపత్రం ఇస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ , తల్లికి వందనం నిధులు వెంటనే విడుదల చేయాలని, విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులు ఆందోళన నిర్వహించారు. ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం డిఆర్‌ఒకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి కె.ప్రసన్నకుమార్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్లలో సరైన వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడం వల్ల తల్లిదండ్రులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని, ఫీజులు కట్టలేని విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్పందించి సమస్యల పరిష్కారం చేయని పక్షంలో భవిష్యత్తులో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సి హెచ్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. ఎన్నికల ముందు పూర్తి ఫీజు రీయింబర్స్ ఇస్తామని హామీనిచ్చి ఇప్పుడు అరకొరగానే రీయింబర్స్ విడుదల చేస్తున్నారని విమర్శించారు. విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్న నేటికీ హాస్టల్లలో, విద్యాలయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించలేదన్నారు. వంద రోజుల్లో జీవో నెంబర్ 77ను రద్దు చేసి పీజీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్‌మెంట్ ఇస్తామని చెప్పి హామీ నేటి వరకు అమలు కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు టి.కుమారస్వామి నాయకులు ప్రణీత, మాధవ్, షణ్ముఖ, ప్రసాద్, ఓజస్విన్, యశస్విని, శ్యామ్, జిక్రీ రెడ్డి పాల్గొన్నారు.

15కల్లా దసరా ఏర్పాట్లు పూర్తి కావాలి

దుర్గగుడి ఇఒ శీనానాయక్

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : వచ్చే నెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు 11 రోజుల పాటు జరిగే దసరా ఉత్సవాలకు సెప్టెంబర్ 15కే ఏర్పాట్లు పూర్తి కావాలని దుర్గగుడి ఈవో శీనా నాయక్ అన్నారు. దసరా ఏర్పాట్లు గురించి సోమవారం దేవస్థానంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాన లడ్డు తయారీ కేంద్రంగా నూతన లడ్డు పోటు వినియోగించాలని, కావలసిన అన్ని ఏర్పాట్లు త్వరగా చేయాలన్నారు. మహా మండపం ముందు నిర్మించిన నూతన అన్నదాన భవనంలో దసరా అన్నదానం జరగాలని ఆదేశించారు. దసరా ప్రత్యేక పూజలైన కుంకుమార్చణలు, దేవీ ఖడ్గమాలార్చన, శ్రీ చక్ర నవావరణార్చనలు మహా మంటపం ఆరో అంతస్తులో జరుగుతాయని, చండీహోమం యాగశాలలో జరుగుతుందని, అన్ని పూజల టికెట్లు కేవలం ఆన్‌లైన్ ద్వారా దేవస్థానం వెబ్ సైట్ నుండి కొనుగోలు చేయవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ రంగారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ కోటేశ్వరరావు, రాంబాబు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ చంద్రశేఖర్, సుధారాణి, గంగాధర్, రమేష్ బాబు, శ్రీనివాస్, తిరుమలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బిసిలతోనే దేశాభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: బిసిలతోనే దేశాభివృద్ధి సాధ్యమని బిసి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్విరావ్ అన్నారు. స్థానిక కేఎల్‌రావు నగర్ బిసి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫీస్‌లో ప్రముఖ సంఘ సంస్కర్త బిందేశ్వర్ ప్రసాద్ మండల్ 107వ జయంతి వేడుకలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం అభివృద్ధి చెందాలంటే అన్ని సామాజివర్గాల వారు అభివృద్ధి చెందినప్పుడే అది సాధ్యమవుతుందన్నారు. ఏదో ఒకటి, రెండు సామాజిక వర్గాలు అభివృద్ధి చెందితే, దేశం అభివృద్ధి చెందదన్నారు. దేశంలో బడుగు బలహీన వర్గాల వారు 52 శాతం మంది ఉన్నప్పటికీ నేటికీ సరైన న్యాయం జరగలేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నమ్మి అప్పారావు, ఉపాధ్యక్షులు కూర్మాచారి, కేదారేశ్వరరావు, రఘుబాబు, అడ్డు రాము, బేవర శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఫెన్సింగ్ పోటీలకు జట్లు ఎంపిక

ప్రజాశక్తి-వీరులపాడు: మండలంలోని పొన్నవరం గ్రామంలో ఉన్న ఏకత్వ పాఠశాలలో సోమవారం కృష్ణాజిల్లా ఫెన్సింగ్ అండర్-17 బాల బాలికల జట్ల ఎంపికలు నిర్వహించినట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు వెస్ట్ గోదావరి జిల్లా భీమవరంలోని వెస్ట్ బెర్రీస్ పాఠశాలలో ఈ నెల 29, 30 తేదీలలో జరగబోయే రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలలో కృష్ణాజిల్లా జట్టుకి ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా డిఎస్పి పుప్పాల మహేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ డైరెక్టర్ అమరనేని మనోజ్ పాల్గొన్నారు.

తెలంగాణాకు యూరియా తరలిస్తే చర్యలు : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-తిరువూరు: తెలంగాణ సరిహద్దున ఉన్న తిరువూరు మండలం పెద్దవరం గ్రామంలోని రెండు ఎరువుల షాపు లను ఆర్డీఓ కె.మాధురీ, సిఐ గిరిబాబు, తహ శీల్దార్ ఉదయ్ భాస్కర్, వ్యవసాయ అధికారిణి పద్మతో కలిసి సోమవారం తనిఖీ చేశారు. అనం తరం ఆర్డీఓ విలేకర్లతో బోర్డరులో ఉన్న తెలంగాణ గ్రామాలకు యూరియా అమ్ముతున్నట్లు వస్తున్న పిర్యాదుల మేరకు కలెక్టర్ ఆదేశాలతో తనతో పాటు పోలీస్, వ్యవసాయశాఖ అధికారు లతో ఎరువుల షాపులను తనిఖీలు చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. వచ్చిన యూరియా ఏపి రైతుకు ఎన్ని బస్తాలు అమ్మారు, వారి పేరు ఆధా ర్ కార్డు నెంబర్, ఫోన్ నెంబర్ రికార్డులో డీలర్లు నమోదు చేసి లేవని చెప్పారు. రైతుల పూర్తి సమాచరంతో మంగళవారం వివరాలు ఇవ్వాలని డీలర్లకు ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. తెలంగాణాను రైతులకు యూరియా విక్రయిస్తే అటు వంటి డీలర్లపై కఠినచర్యలు తీసుకుంటామని ఆర్డీఓ హెచ్చరించారు.

బ్లూమింగ్ డేల్‌లో ఇన్వెస్టర్ డే వేడుకలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: నగరంలోని బ్లూమింగ్ డేల్ ఇంటర్నేషనల్ స్కూల్ నందు సోమవారం ఇన్వెస్టర్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రేడ్ 4 నుండి గ్రేడ్ 12 వరకు ఎన్నికైన విద్యార్థి మండలి సభ్యులకు నాయకత్వ బాధ్యతలను అప్పగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్నల్ సి.ఎస్.రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని అన్నారు. పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు సేవా భావాన్ని అలవర్చుకోవాలని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. పాఠశాల స్థాయిలో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం పట్ల స్కూల్ నిర్వాహకులను అభినందించారు. సభకు అధ్యక్షత వహించిన స్కూల్ ప్రిన్సిపాల్ మన్ ప్రీత్ కౌర్ మాట్లాడుతూ బ్లూమింగ్ డేల్ స్కూల్ విద్యార్థులకు విద్యతో పాటు అన్ని రంగాలపై ఆసక్తి కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మ లత, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెరటితోట విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: వెలుగు కార్యాలయంలో పెరటి తోటల పెంపకం నిమిత్తం విత్తనాల ప్యాకెట్‌లు మండల టిడిపి అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి చేతులు మీదుగా డ్వాక్రా గ్రూపు సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పెరటి తోటలు పెంచుకోవాలని మంచి పౌష్టికాహారం తినడం వల్ల కుటుంబ లోని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ పెరటి తోటలు పెంచుకోవాలి అనే ముఖ్య ఉద్దేశంతో పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం లో భాగంగా పెరటి తోట విత్తనాల ప్యాకెట్లు 1500 పంపిణీ చేయడం జరిగిందని ఎపిఎం రామకష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేష్‌రెడ్డి, సిసిలు మణి, రత్నావలి, రమాదేవి పాల్గొన్నారు.

శీలం నారాయణరావుకు వి.శ్రీనివాసరావు, హరిబాబు పరామర్శ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి విజయవాడలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శీలం నారాయణరావును సోమవారం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

ఛాయాచిత్రం.. మధురానుభూతులకు సజీవ సాక్ష్యం

కలెక్టర్ లక్ష్మీశ, విశ్రాంత ఐఎఎస్ అధికారి చక్రపాణి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఫొటోగ్రాఫర్ ఒక్క క్లిక్‌తో కెమెరాలో బంధించే ఛాయాచిత్రం వేయి భావాల లాజిక్ అని.. ఫొటోలు ఎన్నో మధురానుభూతులకు సజీవ సాక్ష్యాలుగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విశ్రాంత ఐఎఎస్ అధికారి డి.చక్రపాణి అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీల్లో గెలుపొందిన విజేతలకు సోమవారం బహుమతులు ప్రదానం చేశారు. కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఈ కార్యక్రమం జరిగింది. తొలుత కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం ఔత్సాహిక ఫొటోగ్రాఫర్ పి.ప్రసాద్ సేకరించిన పురాతన అరుదైన కెమెరాలను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరతరాలకు విజ్ఞాన వారధులని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ జి.లక్ష్మీశ, విశ్రాంత ఐఎఎస్ అధికారి చక్రపాణిలు ఫొటోగ్రఫీ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేసి సత్కరించారు. పర్యాటక ప్రాంతాలు, స్వచ్ఛాంధ్ర, యోగాంధ్ర అంశంలో జీఎన్ రావు (ది హిందూ), సీహెచ్‌వీ మస్తాన్ (ది హాన్స్ ఇండియా), కేవీఎస్ గిరి (ది హిందూ) ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులు అందుకున్నారు. సి.మల్లికార్జున్ (ఈనాడు), పి.రాజేష్ (ఆంధ్రజ్యోతి), ఎం.ప్రశాంత్ (ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్), సీహెచ్ నారాయణరావు (దక్కన్ క్రానికల్), పి.ప్రసాద్ (ఎస్‌డీఎంఎస్‌డీ), ఎస్ఎస్ విజయబాబు (టైమ్స్ ఆఫ్ ఇండియా) ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు. తల్లికి వందనం/విద్య, ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్లకు చెందిన ఫొటోల్లో ఎ.రాజేంద్రప్రసాద్ (ఐ అండ్ పీఆర్), జీఎన్ రావు (ది హిందూ), ఆర్‌వీ అప్పారావు (ఫ్రీలాన్సర్)లు ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులు అందుకున్నారు. కేవీఎస్ గిరి (ది హిందూ), ఎ.రామచంద్రరావు (ప్రజాశక్తి), బి.మరిడయ్య (ఈనాడు), వైవీవీ సత్యనారాయణ (ఈనాడు), సంపత్ కుమార్ (ఈనాడు), ఎంపీఎస్‌కే దుర్గాప్రసాద్ (ఈనాడు)లు ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు. బెస్ట్ న్యూస్ పిక్చర్‌లో సీహెచ్ నారాయణరావు (దక్కన్ క్రానికల్), జి.మహేశ్ (టైమ్స్ ఆఫ్ ఇండియా), ఎం.ప్రశాంత్ (ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్)లు ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులు జీవీ నారాయణ (ఆంధ్రజ్యోతి), ఎన్.కిశోర్ (సాక్షి), బి.మరిడయ్య (ఈనాడు), కె.చక్రపాణి (సాక్షి), డి.లక్ష్మణ్ (ఆంధ్రజ్యోతి), బి.సతీష్‌కుమార్ (ఆంధ్రజ్యోతి)లు ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు. ఎఎన్‌యు జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ అసోసియేటెడ్ ప్రొఫెసర్ జి.అనిత, ఎఫ్ఆర్‌పీఎస్ అవార్డు గ్రహీత, సీనియర్ ఫొటో జర్నలిస్టు టి.శ్రీనివాసరెడ్డి, విజయవాడ ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె.రవికుమార్, హిందూ రిటైర్డ్ ఫొటోగ్రాఫర్ సీహెచ్ విజయభాస్కర్, ఆంధ్రజ్యోతి మాజీ సీనియర్ ఫొటో జర్నలిస్టు డి.సీతారాం, ఐ అండ్ పీఆర్ అధికారి కె.రవి పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంకా సీనియర్ ఫొటోగ్రాఫర్లు రూబెన్ బెసాలియల్, వైడీ ఆనంద్, డీఐపీఆర్‌వో కేవీ రమణరావు, డీపీఆర్‌వో ఎస్‌వీ మోహనరావు, ఆడియో విజువల్ సూపర్‌వైజర్ వీవీ ప్రసాద్ పాల్గొన్నారు.

విజయం సాధించిన ఫొటోగ్రాఫర్లతో లక్ష్మీశ, చక్రపాణి

అవార్డు అందుకుంటున్న ప్రజాశక్తి ఫొటోగ్రాఫర్ రామచంద్రరావు

క్వారీలు.. చేసేద్దాం లూటీలు...

మైనింగ్ క్వారీలు కొల్లకొడితే లక్షల్లో గడించొచ్చు. ప్రకృతి సంపదను దోచేసినా ఎవ్వరూ అడగరు. అధికారంలో ఉన్నోళ్ల పాత్ర ఉంటే అధికారులు కూడా అటువైపు చూడరు. అవకాశం ఉన్నంత వరకు చిక్కినంత దోచుకోవచ్చు. ఇదీ కొద్ది రోజులుగా గన్నవరంలో వినిపిస్తున్న మాట. క్వారీలకు అనుమతులు ఇవ్వాలని మైనింగ్ అధికారులను గుత్తేదార్లు కోరితే ప్రభుత్వం నుంచి సిగ్నల్ రావాలని చెబుతున్నారు. దాని కోసం గుత్తేదార్లు ఎదురు చూస్తున్నారు.

ప్రజాశక్తి-గన్నవరం : అధికారంలో ఉన్నోళ్ల కళ్లు మైనింగ్పై పడ్డాయని తెలుస్తోంది. గన్నవరం మండలం గొల్లనపల్లి, సావరగూడెం, చిక్కవరం, కొండపావులూరు, పురుషోత్త పట్నం, గోపవరపుగూడెం గ్రామాల్లో వందల ఎకరాల్లో క్వారీలున్నాయి. గత కొన్నేళ్లుగా గుత్తేదారులు క్వారీలు కొల్లగొట్టారు. ఐదు హెక్టార్ల అనుమతులు తీసుకోవడం పది హెక్టార్లు తవ్వేసుకోవడం జరుగుతోంది. మైనింగ్ అధికారులకు ముడుపులు చెల్లించి ఇష్టానుసారంగా క్వారీ సంపదను కొల్లగొట్టారనే ఆరోపణలు ఉన్నాయి.. కొండల పక్కనే ప్రభుత్వ పట్టా భూములు తక్కువ రేటుకు కొనుగోలు చేసి తవ్వేసారు. పెద్ద గోతులు పెట్టడంతో పశువులు వాటిలో పడి ప్రమాదాలకు గురవుతున్నాయి. మైనింగ్ నిబంధనలు తుంగలో తొక్కి భారీ గోతులు పెట్టి రబ్బీసును తవ్వేసుకుని పోతున్నారు. లక్షల్లో సొమ్మును సంపాదిస్తున్నారు. గుత్తేదార్లు ఆడింది. ఆట పాడింది పాటగా మారింది అక్రమ మైనింగ్ తవ్వకాలు ఆపాల్సిన రెవెన్యూ అధికారులు కూడా పట్టించుకోలేదు. ఎందుకంటే వారికీ ముడుపులు చెల్లించారనే విమర్శలు వచ్చాయి.

మందకండెం భూములపై కన్ను...

మండలంలోని గొల్లనపల్లి, చిక్కవరం, మెట్లపల్లి కొండలకు మధ్యలో మందకండెం భూములు 500 ఎకరాలున్నాయి. మెట్లపల్లి వైపు కొండగట్టు మరో 300 ఎకరాలుంది. ఈ భూములు లీజుకు తీసుకున్న గుత్తేదారు తవ్వడానికి ప్రయత్నిస్తే ఆయా గ్రామస్తులు గొడవ చేయడంతో ఆగిపోయారు. ప్రకతిని ధ్వసం చేయొద్దని స్థానిక రైతులు పట్టుబట్టారు. ఈ నేపథ్యంలో గుత్తేదారు సదరు భూముల్ని పెద్దోళ్లకు అమ్మేశారు. కొండల్ని తవ్వేయడానికి వారు సిద్ధంగా ఉన్నారని తెలుస్తోంది. రాష్ట్రంలో వైసిపి పోయి టిడిపి అధికారంలోకి రావడంతో మైనింగ్ తవ్వకాలకు బ్రేక్ పడింది. కోట్లుకొల్లగొట్టేందుకు సదరు వ్యక్తులు సిద్ధమవుతున్నారని అంటున్నారు. అయితే క్వారీ తవ్వకాలకు టిడిపి ప్రజా ప్రతినిధుల సహకారం కావాల్సి ఉంటుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం తవ్వుతామని చెప్పి తర్వాత అడ్డగోలుగా తవ్వుకుందామని ఆలోచనలో గుత్తేదారులు ఉన్నట్లు సమాచారం. దీంతో గుత్తేదార్లు తాము కొనుగోలు చేసిన భూమిని తవ్వడానికి కొంత సమయం పట్టేలా ఉంది.

పెద్దలు రంగంలోకి : నియోజకవర్గానికి చెందిన గుత్తేదారులు, పెద్దలు, పార్టీ నాయకులు రంగంలోకి దిగతున్నారని తెలుస్తోంది. మైనింగ్ క్వారీ తవ్వకాల్లో వాటాలు తీసుకుంటే లక్షలు జేబులోకి వస్తాయని భావిస్తున్నారట. గన్నవరం పరిసర గ్రామాల్లో ఉన్న క్వారీలను కొల్లగొట్టెందుకు చాప కింద నీరులా ప్రయత్నాలు మొదలెట్టారని తెలుస్తుంది. మైనింగ్ అధికారులు కూడా ఒకే చెబితే వచ్చే త్వరలో క్వారీ తవ్వకాలు చేపడతారని తెలుస్తోంది. అయితే తోటపల్లి పరిధిలో క్వారీ తవ్వకాలు సాగుతున్నాయని తెలిపారు. నూజివీడు అధికారపార్టీ నేత సహకారంతో గుత్తేదార్లు క్వారీ తవ్వకాలు చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఆ తర్వాత గన్నవరం మండలంలోని గొల్లనపల్లి, కొండపావులూరు గ్రామాల్లోని కొండల్లోకి దిగుతారట. ప్రకతి సంపదను కాపాడేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకో వాలని రైతులు కోరుతున్నారు.

చెత్తసంపద కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు గ్రామ పంచాయితీలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని జిల్లా ఎస్‌బీఎం రీసెర్చ్ ఇన్వెస్టిగేటర్ జి.సుధీర్ పరిశీలించారు. షెడ్డులో ప్లాస్టిక్ షెడ్డర్ పనితీరును పరిశీలించారు. గ్రామంలోని సేకరించిన పాత ప్లాస్టిక్ గ్లాసులు, బాటిల్స్‌ను ఈ మిషన్ ద్వారా చిన్న చిన్న ముక్కలుగా చేయవచ్చు. గ్రామంలో తడి చెత్త, పొడి చెత్త సేకరణ విధానాన్ని హరిత రాయబారుల నుండి తెలుసుకొన్నారు. గ్రామంలో ప్రతి ఇంటి వద్ద తడి, పొడి చెత్త విడి విడిగా సేకరించి అక్కడే సెగ్రిగేషన్ చేయాలని సూచించారు.

విద్యతో పాటు క్రీడలూ అవసరం : డిఎస్‌పి

ప్రజాశక్తి - గుడివాడ : ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడలపై కూడా శ్రద్ధ వహిస్తే ఆరోగ్యంతో పాటు మానసిన ఉల్లాసం కల్గుతుందని గుడివాడ పోలీసు డివిజనల్ అధికారి వి.ధీరజ్ అన్నారు. సోమవారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో నందమూరి తారకరామారావు మెమోరి యల్ నియోజవర్గ స్థాయి ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్ అండర్ 14-16 అథ్లెటిక్ పోటీలను డియస్‌పి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌టిఆర్ స్టేడియం క్రీడాకారులను తయారు చేసే కర్మాగారం అన్నారు. స్టేడియంలో క్రీడలు నేర్చుకున్న అనేక మంది జాతీయ అంతర్ జాతీయస్థాయిలో అవార్డులు సాధించి మంచి ఉద్యోగాలను సాధించారన్నారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడలపై శ్రద్ధ చూపించి ఉన్నత శిఖరాలు అధిరోహిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేడియం కమిటి ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, కమిటి సభ్యులు గుండిమడ రాఘవేంద్రరావు తదితరలు పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న డిఎస్‌పి ధీరజ్

పిఎసిఎస్ పాలకమండలి సభ్యుల ప్రమాణస్వీకారం

పమిడిముక్కల మండలంలో...

కోడూరు మండలంలో...

గుడివాడ మండలంలో...

ప్రజాశక్తి-పమిడిముక్కల : పమిడిముక్కల మండలం లోని గురజాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్ పర్సన్‌గా కొండేటి సత్యనారాయణ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈకార్యక్రమంలో పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పాల్గొని మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం కూటమి ప్రభుత్వం పాటుపడు తోందన్నారు. అలాగే సభ్యులుగా శివరామకష్ణ, కూచిపూడి సావిత్రి కూడా ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జక్క శ్రీనివాసరావు, మైనేని వెంకట నరేంద్ర, నీటి సంఘం అధ్యక్షులు నాగేంద్ర సుబ్రహ్మణ్యం, కార్యదర్శి మద్దుల నాగేశ్వరావు, మండల టిడిపి అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కోడూరు :** కూటమి ప్రభుత్వం సహకార వ్యవస్థ అభివృద్ధికి కృషి చేస్తోందని నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. సోమవారం కోడూరు మండలం సాలెంపాలెంలో పీఏసీఎస్ కార్యాలయంలో సొసైటీ నూతన త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకార సభ జరిగింది. నూతన అధ్యక్షులుగా కొప్పనాతి సత్యనా రాయణ, సభ్యులుగా మెండు బ్రహ్మయ్య, కొక్కిలిగడ్డ వరప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారు. కోడూరులో నూతన పీఏసీఎస్ అధ్యక్షులుగా పూతబోయిన కరుణ కుమార్, సభ్యులుగా మల్ల వెంకటేశ్వరరావు, పూతబోయిన శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ప్రముఖ సినీ నిర్మాత, రైల్వే కాంట్రాక్టర్, బీసీ నాయకులు తిరుపతి శ్రీనివాసరావు, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండలతంలోని వెణుతు రుమిల్లి పిఎసిఎస్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ముఖ్య అతిథిగా విచ్చేసి నూతన కమిటీ సభ్యులను అభినందించారు. కమిటీ చైర్మన్‌గా కొప్పినేని పిచ్చేశ్వరరావు, డైరెక్టర్లుగా కట్టా శ్రీనివాసరావు, అల్లూరి బుజ్జి బాబు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ కొసరాజు బాపయ్య చౌదరి, కూటమి నాయకులు జంగం మోహనరావు, తోట చిన్నారి, వల్లభనేని వెంకట్రావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** రైతాంగ సమస్యల పరిష్కారానికి సిఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. సోమవారం గుడివాడ రూరల్ మండలం దొండపాడు గ్రామ పిఎసిఎస్ త్రిసభ్య కమిటీ చైర్మన్‌గా ముసునూరి రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లుగా మట్టా కాంతారావు, ఉప్పులూరి శోభనాద్రిలతో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రమాణ స్వీకారం చేయించారు. మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళీ, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, నాయకులు చేకూరు జగన్మోహన్రావు, లింగం శివరావు, గుడివాడ శ్రీను, బసవపూర్ణయ్య, నాని, చీకటి శేషగిరిరావు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీల అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో గ్రామ పంచాయతీల అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులు, ప్రజా ప్రతిని ధులకు సూచిం చారు. సోమవారం నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ హాలులో అధికారులు, ప్రజా ప్రతినిధులకు పంచాయతీ అభివృద్ధి సూచికలు పరివర్తనపై నిర్వహించిన జిల్లా స్థాయి ప్రచార కార్యశాల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కింది స్థాయి వరకు అభివద్ధి జరిగితేనే అది నిజమైన అభివద్ధి అని, ఆ అభివద్ధి ఫలాలు ప్రతి పౌరుడికి అందితేనే అది పరిపూర్ణం అవుతుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకి కొన్ని అభివద్ధి లక్ష్యాలను నిర్దేశించి ఉత్తమ మార్కులు సాధించిన పంచాయితీలకు రూ. కోటికి పైగా ప్రోత్సాహక నిధులను మంజూరు చేస్తుందన్నారు. నిర్దేశించిన సుస్థిర అభివద్ధి లక్ష్యాలను సాధించేందుకు అధికారులతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు కషి చేయాలని, 90 నుంచి 100 మధ్య స్కోరు సాధించాలని కోరుతూ ఏ రంగంలో పంచాయతీలు వెనుకబడి ఉన్నాయో గుర్తించి లోపాలను సరిచేసి, జిల్లాను ఉత్తమ స్థానంలో నిలబెట్టేందుకు కషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో కన్నమనాయుడు, పలువురు జడ్పిటిసిలు, జిల్లా అధికారులు, డి ఎల్ డి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సత్యకుమార్‌కు స్వాగతం

ప్రజాశక్తి-గన్నవరం : హైదరాబాద్ నుంచి గన్నవరం ఎయిర్పోర్ట్‌కు మంత్రి సత్య కూమార్ యాదవ్ సోమ వారం వచ్చారు. గన్నవరం ఎయిర్పోర్ట్‌లో మంత్రికి సర్పంచ్ నిడమర్తి సౌజన్య, పిఆర్ కె ఫౌండేషన్ అధినేత పారా రామకృష్ణ, ఎస్సీ నాయకులు నిడమర్తి నాగేశ్వరావు సాదర స్వాగతం పలికారు. అనంతరం రాజధాని కి బయలుదేరి వెళ్లారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యుటిఎఫ్ కష్ణా జిల్లా శాఖ ఆద్వర్యంలో సోమవారం జిల్లా విద్యాశాఖాధికారి పి వి జె.రామారావుకి వినతి పత్రం అందజేశారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ మున్సిపల్ ఉన్నత పాఠశాల, దేశాయిపేటలో 500 మంది విద్యార్థులు ఉన్నారని. ఆ పాఠశాలలో ఉపాధ్యాయుల క్యాడర్ స్ట్రెంగ్త్ ప్రకారం 21 మంది పని చేయాల్సి ఉండగా కేవలం ఏడుగురు మాత్రమే పని చేస్తున్నారన్నారు. కాబట్టి ఉపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించి, విద్యార్థులకు న్యాయం జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. త్వరలో జరిగే డిఎస్‌సి 2025 నియామకాలలో ఈ ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే 2025 ఏప్రిల్ లో జరిగిన. స్పాట్ వాల్యుయేషన్ లో పాల్గొన్న ఉపాధ్యాయులకు ఇంతవరకు రెమ్యునరేషన్ చెల్లింపు జరగలేదని. కావున ఆ ఉపాధ్యాయులకు వెంటనే రెమ్యునరేషన్ చెల్లింపులకు చర్యలు తీసుకోవాలన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో యు టి ఎఫ్, రాష్ట్ర కార్యదర్శి కేఏ ఉమామహేశ్వరరావు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎండి షౌకత్ హుస్సేన్, బి కనకారావు, గౌరవ అధ్యక్షులు జె లెనిన్ బాబు, జిల్లా కార్యదర్శులు సిహెచ్ రాజ శ్రీధర్, కె రంగనాథ్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు జె ప్రసాదరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగరాజు అబ్దుల్ వహీద్‌లు ఉన్నారు.

వినతిపత్రం అందిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఊర్మిళానగర్లో 42 ప్లాట్లు కూల్చివేతకు యత్నం

- బాధితుల ఆందోళనకు సిపిఎం మద్దతు

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: ఊర్మిళా నగర్ జోజినగర్ కరెంట్ ఆఫీస్ రోడ్డులోని 42 ప్లాట్ల వద్ద సోమవారం ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు భారీగా మోహరించి ప్రొక్లెయిన్లతో ప్లాట్లు కూల్చేందుకు ప్రయత్నించారు. దీంతో స్థానిక ప్లాట్ల యజమానులు ఆందోళనకు దిగారు. ఆందోళనకు సిపిఎం నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బోయి సత్య బాబు మాట్లాడుతూ ఏడాదిన్నర అవుతున్నా ఇల్లు లేని వారికి ఇల్లు కల్పించలేని కూటమి ప్రభుత్వం ఊర్మిళ నగర్ కరెంట్ ఆఫీస్ రోడ్ లోని 42 ఇల్లు కబ్జాలకు గురవుతున్నా రక్షణ కల్పించలేని దౌర్భాగ్య స్థితిలో ఉందన్నారు. తమ స్థలాలకు, ఇళ్లకు రక్షణ కల్పించాలంటూ ప్రభుత్వానికి విన్నవించుకున్నా బాధితుల గోడు పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. తప్పుడు డాక్యుమెంట్లతో కోర్టులను తప్పుదారి పట్టించి భూకబ్జాలు చేస్తుంటే ప్రభుత్వం మొద్దు నిద్రపోతుందన్నారు. బోగస్ సొసైటీలతో తప్పుడు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని కష్టార్జితంతో నిర్మించుకున్న ఇల్లు భూ కబ్జాదారుల కోరల్లో చిక్కుకోవడంతో బాధిత కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అన్నారు. రూ.250 కోట్లు విలువైన 2.75 ఎకరాల స్థలాన్ని హస్తగతం చేసుకునేందుకు ల్యాండ్ మాఫియా కుట్రలకు ప్రభుత్వ పెద్దల ఆశీస్సులు ఉన్నాయన్నారు. ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలన్నారు. వైసీపీ పశ్చిమ ఇంచార్జ్ వెల్లంపల్లి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ విజయవాడలోని జోజినగర్లో ప్లాట్లను కూల్చేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారన్నారు. కోర్టును తప్పుదోవ పట్టించి కబ్జాకు పాల్పడుతున్నారని, దీని వెనుక జనసేన నాయకులు ఉన్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర నాయకులు సూరిబాబు, జి వెంకట్రావు, ఎండి మస్తాన్, జి బాల దుర్గారావు, ఎస్ గురప్ప, వెంకటరమణ, బంగారు తదితరులు పాల్గొన్నారు.

బాధితుల ఆందోళనలో పాల్గొన్న సత్యబాబు, వెల్లంపల్లి

ఎయిడ్స్‌పై అవగాహన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: కృష్ణ వెన్నెల మహిళ సొసైటీ, సిబిఒ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రాజెక్టు ప్రతినిధి బి.ప్రసాద్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి కారకాలు, లక్షణాల గురించి వివరించారు. జేఆర్సీ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ కేవన్ రమేష్, ఇంచార్జ్ వి దుర్గాప్రసాద్ సహకారంతో జేఆర్సి కాలేజీ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, రుక్మిణి, సైదాబి తదితరులు పాల్గొన్నారు.

76 మందికి కంటి పరీక్షలు

ప్రజాశక్తి-విస్సన్నపేట: విస్సన్నపేట స్థానిక పుల్లేల రోడ్డు నందు ఉన్న లైన్స్ క్లబ్ ఆవరణలో లైన్స్ క్లబ్ హుస్నపేట ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 76 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 28 మందికి ఆపరేషన్ అవసరమని గుర్తించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ రాయల అరుణ్ కుమారి, లయన్ డాక్టర్ ఎన్‌టి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-వత్సవాయి: ఎరువులు పక్క రాష్ట్రాలకు తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వత్సవాయి ఎస్ఐ పి.ఉమామహేశ్వరరావు అన్నారు. మండల కేంద్రమైన వత్సవాయిలో ఎరువులు, పురుగు మందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి జి.సత్యనారాయణ, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, సబ్ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వరావు తనిఖీ చేశారు. ఎరువులు, పురుగుమందుల రికార్డ్స్ తనిఖీ చేశారు. ఎరువులు, పురుగు మందుల రికార్డ్స్ అన్ని కూడా సక్రమంగా నిర్వహించాలని, అనుమతి ఉన్న మందులు మాత్రమే అమ్మాలని తెలిపారు.

జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: విజయవాడ వన్‌టౌన్లోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో సోమవారం జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పేస్ఇన్ఫో టెక్నాలజీస్లో బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ డాక్టర్ మధు చంద్ర పోపూరి ముఖ్య అతిథిగా పాల్గొని భారతదేశం అంతరిక్ష ప్రయాణం మరియు అంతరిక్ష శాస్త్రంలో కెరీర్ అవకాశాల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శరవణకుమార్, సెక్రటరీ డా.సిఏ చిట్టా అమర్ సుధీర్, జాయింట్ సెక్రటరీ గ్రంధి పవన్ కుమార్ పాల్గొన్నారు.

విస్సన్నపేటలో కొలికపూడి పర్యటన

ప్రజాశక్తి-విస్సన్నపేట: విస్సన్నపేటలో తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు సోమవారం పర్యటించారు. ముందుగా స్థానిక శ్రీ గంగా పార్వతి సమేత చంద్రశేఖర స్వామి (శివాలయం) దేవస్థానం కమిటీ చైర్మన్, ఎనిమిది మంది సభ్యులు ప్రమాణ స్వీకారం మహోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ వెంపటి శ్రీకృష్ణ జనార్దన్‌రావుతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం బిజెఆర్ నగర్లో స్మార్ట్ రేషన్ కార్డ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి పాల్గొన్నారు.

31 వరకు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: దీపక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ 5వ వార్షికోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం ఈ నెల 31 వరకు నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ పి.సురేష్‌కుమార్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఓపి, షుగర్, ఈసీజీ, సిబిపి టెస్టులను ఉచితంగా నిర్వహించనున్నామన్నారు. ఈ వైద్య శిబిరంలో ఎక్స్, అల్ట్రా సౌండ్, ఎమ్మార్ఐ, సిటీ స్కాన్, యాంజియో వైద్య పరీక్షలపై 50 శాతం రాయితీని ఈ నెల 31 వరకు వార్షికోత్సవం సందర్భంగా అందిస్తున్నామన్నారు. ఈ వైద్య శిబిరాన్ని డాక్టర్ ముక్తినేని వెంకట మధుసూదనరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కొనసాగుతున్న ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి జగ్గయ్యపేట: జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు కట్ల నరసింహ రావు మైనేని రాదా ఆధ్వర్యంలో సోమవారం విష్ణు ప్రియ నగర్ 31 వార్డు నందు మెడికల్ క్యాంపు నిర్వహించారు. జయప్రద ఫౌండేషన్ చైర్మన్ మాజీ ఎంఎల్సి దశరథ తొండవ జనార్దన్‌కి నియోజకవర్గ ప్రజలందరి తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్యాణపు సూర్య ప్రకాష్, అన్నెపాగ కిషోర్ బాబు, పారా రామారావు పాల్గొన్నారు.

సెప్టెంబర్లో నారెడ్కో అమరావతి ప్రాపర్టీ ఫెస్టివల్

సెంట్రల్ జోన్ అధ్యక్షుడు సందీప్ మండవ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నారెడ్కో సెంట్రల్ జోన్ 11వ అమరావతి ప్రాపర్టీ ఫెస్టివల్‌ను విజయవాడని 'ఏ' కన్వెన్షన్లో సెప్టెంబర్ 19 నుండి 21 వరకు నిర్వహించనున్నారు. ఈ మేరకు సోమవారం నగరంలోని మాలక్ష్మి ఛాంబర్స్లో నిర్వహించిన మీడియాకు సమావేశంలో వివరాలను ప్రకటించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ప్రాపర్టీ ఎక్స్‌పో గృహ కొనుగోలుదారులు, స్థిరాస్తి వ్యాపారరంగానికి చెందిన వారికి వేదికగా నిలవనుంది. ఈ ఫెస్టివల్లో 60కుపైగా ఎగ్జిబిటర్స్ పాల్గొనబోతున్నారు. ఈ సందర్భంగా నారెడ్కో సెంట్రల్ జోన్ అధ్యక్షుడు సందీప్ మండవ మాట్లాడుతూ నారెడ్కో 11వ అమరావతి ప్రాపర్టీ ఫెస్టివల్ ద్వారా పారదర్శకత, ప్రాక్టికల్ ఫైనాన్స్ సపోర్ట్ ఆలంబనగా గృహ కొనుగోలుదారులను క్రమబద్ధమైన మార్గదర్శకత్వం అందించేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. విశ్వసనీయ డెవలపర్లు, స్పష్టమైన ప్రాజెక్ట్ ఆప్షన్లు, తక్షణ ఫైనాన్షియల్ సహాయం అన్నింటినీ ఒకే గొడుగు కింద తీసుకురావటం ప్రాపర్టీ షో ప్రత్యేకత అన్నారు. విజయవాడ-అమరావతి రియల్ ఎస్టేట్ రంగం తదుపరి వృద్ధి దశలోకి అడుగిడుతోందని, ప్రజలు ధైర్యంగా, తగిన సమాచారం ఆధారంగా నిర్ణయాలు తీసుకోవడానికి ఇది సరైన సమయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్ పరుచూరి, టైటిల్ స్పాన్సర్ ఎస్ఎల్‌వి డెవలపర్స్ చైర్మన్ పెన్మత్స శ్రీనివాస రాజు, నారెడ్కో రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తెల్ప్రోలు కాంప్లెక్స్ ప్రారంభం

ప్రజాశక్తి-వత్సవాయి: పెనుగంచిప్రోలు గ్రామంలో కాజ్వే ప్రక్కన నూతనంగా నిర్మించిన తెల్ప్రోలు కాంప్లెక్స్‌ను మ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సోమవారం ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెనుగంచిప్రోలు నివాసి తెల్ప్రోలు శేఖర్ లండన్లో ఉద్యోగరీత్యా నివసిస్తూ పెనుగంచిప్రోలు గ్రామంలో తెల్ప్రోలు కాంప్లెక్స్ నిర్మాణం చేయడం అభినందనీయమన్నారు. పి4 కార్యక్రమంలో భాగంగా ఐదు కుటుంబాలను తెల్ప్రోలు శేఖర్ దత్తత తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతల వెంకట సీతారామయ్య, ఏలూరు గోపాలరావు, వేగినేటి గోపాలకృష్ణమూర్తి, సొసైటీ అధ్యక్షులు కర్ల వెంకటనారాయణ, కర్ల కోటేశ్వరి, గజ్జి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : శ్రీ కనకదుర్గా నగర్ ఆరంభం నుండి మహా మండపం వరకు బిటి రోడ్ పనులు సోమవారం ప్రారంభించినట్లు దుర్గగుడి కార్యనిర్వాహణాధికారి వికె శీనానాయక్ తెలిపారు. పనులు జరుగుతున్న సందర్భంగా కనకదుర్గా నగర్ వైపు నుండి ఏ వాహనాలు అనుమతించబడవని, యాత్రికులు ఘాట్ రోడ్ మార్గంలో కొండపైకి చేరుకోవచ్చని ఈవో పేర్కొన్నారు.

27న మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: శ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 27 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దాతలు స్వామి బుధజనపాల్, బండారు రవి కుమార్, పేరూరి నరసింహారావు, అత్తులూరి విశ్వనద్ సౌజన్యంతో జరిగే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పాల్గొంటారని తెలిపారు. మసీదు దగ్గర ఉన్న పేరూరి నరసింహారావు షాపు వద్ద ఉదయం 6.30 గంటలకు విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

తిరుపతమ్మ ఆలయానికి విరాళాలు

ప్రజాశక్తి-వత్సవాయి: పెనుగంచిప్రోలులో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయానికి పలువురు విరాళాలు అందజేశారు. పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టానికి చెందిన పోద్దపల్లి నాగిరెడ్డి మల్లేశ్వరి దంపతులు నిత్యాన్నదాన పథకానికి రూ.22,500, వజ్ర కిరీటం తయారీకి రూ.22,500 ఆలయ ఇన్స్పెక్టర్ బత్తుల కృష్ణమోహన్ చేతుల మీదుగా అందజేశారు. గుంటూరు కొత్తపేటకు చెందిన చిరుమామిళ్ల రవికుమార్ శ్రీ లక్ష్మీ దంపతులు అన్నదానానికి 10116 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు దాతలను అమ్మవారి శేష వస్త్రాలతో సత్కరించారు.

నేత్రదానం మహోన్నతమైనది

- డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ సుహాసిని
- నేత్రదానం పక్షోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: అన్ని దానాల్లోకెల్లా నేత్రదానం మహోన్నతమైనదని, ప్రతి ఒక్కరూ నేత్రదానానికి ముందుకు రావాలని ఎన్టీఆర్ జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం సుహాసిని పేర్కొన్నారు. నేత్రదాన ప్రచార పక్షోత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరూ నేత్రదానాన్ని ప్రచారం చేయాలని, నల్ల గుడ్డు అంధత్వ నిర్మూలనలో తోడ్పాటు అందించాలని ఆమె పిలుపునిచ్చారు. విజయవాడలోని నాస్తిక కేంద్రంలో స్వేచ్ఛ గోరా ఐ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేత్రదాన ప్రచార పక్షోత్సవాలను సోమవారం నాడు డాక్టర్ సుహాసిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేత్రదానం గురించి ప్రజల్లో అర్థం లేని అపోహలు, మూఢనమ్మకాలు ఇంకా ఉన్నాయని, వాటిని విడనాడి నేత్రదానానికి ముందుకు వచ్చి మరణించిన వారి నేత్రాలను బుగ్గి పాలు కాకుండా, మట్టి పాలు చేయకుండా అందులకు చూపులు ప్రసాదించేలా కషి చేయాలని వివరించారు. నేత్ర దానం మనిషిలోని మానవతాన్ని తెలియజేస్తుందన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ఎన్టీఆర్ జిల్లా డిస్ట్రిక్ట్ కంట్రోల్ సొసైటీ డిస్టిక్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ మూర్తి మాట్లాడుతూ

నేత్రదానంపై గడిచిన మూడు దశాబ్దాలుగా విస్తృత ప్రచారం చేస్తూ 895 మందికి చూపును ప్రసాదించిన స్వేచ్ఛ గోరా ఐ బ్యాంకు సేవలు స్ఫూర్తిదాయకమన్నారు .వసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డాక్టర్ బి కీర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్వేచ్ఛ ద్వారా ఐ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ జి.సమరం మాట్లాడుతూ ఐ బ్యాంకు గత 30 సంవత్సరాలుగా అందుల జీవితాలలో ఎలా వెలుగు నింపిందో వివరించారు. ఈ నెల 25 నుంచి వచ్చే నెల 8వ తేదీ వరకు జరిగే పక్షోత్సవాలలో వివిధ కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ఐ బ్యాంక్ నేత్ర వైద్యులు డాక్టర్ కే విజయ శేఖర్, సిహెచ్ మనోహర్ తదితరులు కార్యక్రమంలో మాట్లాడారు. ఐ బ్యాంక్ మేనేజర్ డి రవికుమార్, రష్మీ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీ

గుడ్లవల్లేరు మండలంలో...

పామర్రు మండలంలో...

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరంలో 11వ నంబర్ రేషన్ షాప్‌లో లబ్ధిదారులకు రేషన్ స్మార్ట్ కార్డులు సోమవారం పంపిణీ చేశారు. ఎంపీటీసీ పడమటి రంగారావు, పట్టణ టిడిపి పార్టీ నాయకులు బోస్, రేషన్ డీలర్ హాజరయ్యారు. ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రజల వద్దకు చేరువుచేయటానికి ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మమైన స్మార్ట్ కార్డ్ విధానమని రంగారావు తెలిపారు.**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : మండలంలోని డోకిపర్రులో కొత్తగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను సోమవారం పంపిణీ చేపట్టారు. డోకిపర్రు పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు వీరమాచనేని శివప్రసాద్, పంచాయితి సర్పంచ్ గోసాల జ్యోతి, నీటి సంఘం ప్రెసిడెంట్ వీరమాచనేని నాగ జయరాం, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ టి నాగలక్ష్మి గారు, సచివాలయం సిబ్బంది , రేషన్ డీలర్లు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పామర్రు** : ప్రజా పంపిణీ వ్యవస్థలో అవకతవకలు జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల విధానాన్ని తీసుకొచ్చిందని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. సోమవారం బందరు రోడ్డులోని ఎడ్ల అప్పారావు రేషన్ షాపు వద్ద కొత్తగా విడుదలైన స్మార్ట్ రేషన్ కార్డులను అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, తాసిల్దార్ రవికాంత్, ఆర్ ఐ రాము, డీలర్ల సంఘం నాయకుడు త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ** : రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఎంటువంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు పార్టీ నాయకుల బొమ్మలు లేకుండా క్యూఆర్ కోడ్‌తో స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. సోమవారరం రూరల్ మండలంలోని దొండపాడులో నూతన స్మార్డు రేషన్ కార్డులను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలసి ఎమ్మెల్యే రాము అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడివాడ రూరల్ మండలం పరిధిలో 13,080, టౌన్ పరిధిలో 29,850 కలిపి మొత్తం 42,930 స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళీ, రూరల్ మండలం తెలుగు యువత అధ్యక్షుడు కర్రే వెంకటగిరి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మొవ్వ:** మొవ్వ తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నూతన స్మార్ట్ రేషన్ కార్డ్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మొవ్వ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరరావు వినియోగదారులకు స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మొవ్వ మండల తాహశీల్దార్ కె.మస్తాన్, ఎంపీపీ కొండేటి ఇందిర, మొవ్వ మండల జనసేన పార్టీ అధ్యక్షులు చలమశెట్టి శ్రీనివాసరావు, సివిల్ సప్లైస్ డిటి కొడాలి శ్రీనివాసరావు, పిఎసిఎస్ అధ్యక్షుడు మండవ రత్నగిరి రావు, టిడిపి నాయకులు తాతినేని పూర్ణచంద్రరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల:** పమిడిముక్కల మండల తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నవీన్ స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు. మండలంలోని కష్ణాపురం, గోపాల్‌పాలెం, లంకపల్లి గ్రామాలకు 17 300 కార్డులు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, డీలర్స్ పాల్గొన్నారు.

ఆటల పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-కోడూరు : జాతీయ క్రీడా దినోత్సవం, భారతదేశ హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా అవనిగడ్డ సబ్ జోన్ ఆటలు, క్రీడల పోటీలు సోమవారం వి.కొత్తపాలెం హైస్కూల్లో ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ముఖ్య అతిధిగా విచ్చేసి జాతీయ జెండా ఎగురవేసి పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల్లో రాణించి ఉన్నత ఉద్యోగాలు సాధించిన ఈ పాఠశాల పూర్వ విద్యార్థుల స్ఫూర్తితో విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలని పిలుపునిచ్చారు. ఎంఈఓ టీవీఎం రాందాస్ మాట్లాడుతూ సుమంత్ ఎంటర్ ప్రైజెస్ ఎండీ కేవీబీ రామమోహనరావు ఈ పాఠశాలలో క్రీడాభివద్ధికి రూ.50వేలు, పోటీల నిర్వహణకు రూ.50వేలు ఆర్థిక సహాయం అందచేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ కబడ్డీ కోర్టు ప్రారంభించి, క్రీడాకారులను అభినందించారు. ఎంపీటీసీ ముక్కు వెంకటేశ్వరరావు, టీసీ అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, ఎంఈఓలు టీవీఎం రాందాస్, సనకా శ్రీకాంత్, ఎస్ఎంసీ చైర్మన్ విస్సంశెట్టి సుమలత, హెచ్ఎం చెన్నా దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

'మీకోసం' అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి : కలెక్టర్

అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మీకోసం అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశ హాలులో సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, డీఆర్వో కే చంద్రశేఖరరావు, కే ఆర్ ఆర్ సీ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, డీఎస్పీ జి శ్రీనివాసరావు, బందరు ఆర్డిఓ కే స్వాతితో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన అర్జీల పట్ల నిర్లక్ష్యం వహించకుండా నిర్ణీత సమయానికి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. మండల స్థాయిలో నిర్వహించే మీకోసం కార్యక్రమంలో అధికారులందరూ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు

పి ఫోర్ మార్గదర్శకాలను విధిగా పాటిస్తూ మార్గదర్శిలను గుర్తించాలి

పి ఫోర్ మార్గదర్శకాలను విధిగా పాటిస్తూ మార్గదర్శిలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి పి - ఫోర్ కార్యక్రమం పురోగతిపై సంబంధిత నియోజకవర్గాల ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం 53,759 పేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా గుర్తించామని, అందులో 48,549 బంగారు కుటుంబాలను 4,294 మార్గదర్శి లకు దత్తత తీసుకునేలా అనుసంధానం చేశామన్నారు. జిల్లాలో ఇంకా మార్గదర్శిలను గుర్తించి పి ఫోర్ కార్యక్రమంలో భాగస్వాములు చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ భీమరాజు, డ్వామా, మెప్మా పిడీలు శివప్రసాద్, సాయిబాబు, పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు చిన్న నరసింహులు పాల్గొన్నారు.

డిఎస్‌సి ర్యాంకరుకు సత్కారం

ప్రజాశక్తి-చల్లపల్లి : సమాజంలో ఉన్నతంగా జీవిస్తూ, భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడానికి చదువు అత్యున్నత మార్గమని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు అన్నారు. మెగా డీఎస్సీ ఫలితాలలో స్కూల్ అసిస్టెంట్ సోషల్ విభాగంలో జిల్లా స్థాయిలో ఆరో ర్యాంకు సాధించిన పురిటిగడ్డ ఎస్సీ వాడకు చెందిన పులివర్తి ప్రసాద్‌ను సోమవారం సత్కరించారు. పేదరికంతో పాటు అనేక ఇబ్బందులను అధిగమించి నిబద్ధతతో శ్రమించి జిల్లా స్థాయిలో అత్యున్నత ర్యాంక్ ద్వారా ఉద్యోగం సాధించిన ప్రసాదు నేటి యువతకు స్ఫూర్తిదాయకుడని అన్నారు.

తహసీల్దార్‌కు అర్జీలు అందిస్తున్న ఎడ్లలంక వాసులు

సమస్యలు పరిష్కరించాలని ఎడ్లలంకవాసుల వినతి

ప్రజాశక్తి-అవనిగడ్డ : కృష్ణానది వరదతో తీవ్ర అవస్థలు పడుతున్న పాత ఎడ్ల లంక గ్రామస్తులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అవనిగడ్డ తాసిల్దార్ కే నాగమల్లేశ్వరరావును కలసి మొరపెట్టుకున్నారు. గత నాలుగు రోజుల నుండి నిరసన దీక్షలు చేస్తున్న గ్రామస్తులు సోమవారం అవనిగడ్డ తాసిల్దార్ కార్యాలయానికి తరలివచ్చి తాసిల్దారుని కలిసి వారి సమస్యలు వివరించారు. గ్రామంలో ఉండలేమని, అవనిగడ్డ లోపల ఇళ్ల స్థలాలు కేటాయించి ఇల్లు కట్టించి ఇవ్వాలని కోరుతూ అర్జీలు సమర్పించారు. వరదలకు తీవ్రస్థాయిలో గ్రామం కోతకు గురవుతూ అనేక నివాసాలు నదులు కొట్టుకుపోగా మరికొన్ని నివాసాలు నది అంచున ప్రమాద స్థాయిలో ఉన్నాయని తెలిపారు. సుమారు 81 కుటుంబాల కు వరద ప్రమాదం పొంచి ఉందని వారు ఉంటున్న ఇల్లు మరి కొద్ది రోజులకే కొట్టుకుపోయే ప్రమాదం ఉందని, రోజు భయంతో కాలం వెళ్లదీస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోవ గోవర్ధన్ మాట్లాడుతూ తమ ఇబ్బందులు పరిష్కరించేందుకు అధికారులు కషి చేస్తున్నందున మంగళవారం నుండి నిరసన దీక్ష లు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వనమాలి విజయ్ బాబు, గ్రామస్తులు కొల్లు గోపాలకష్ణ మైల వీర్రాజు, పేమ్మాడి నాంచారయ్య, ఘంటసాల పార్వతి పాల్గొన్నారు

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-మొవ్వ : కూచిపూడి వాసవి వనిత క్లబ్ సభ్యురాలిగా కొనసాగుతూ ఇటీవల వికలాంగుల పింఛన్ రద్దయిందనే మనోవేదనతో గత వారం మరణించిన నిరుపేద కుటుంబానికి చెందిన మేడం లక్ష్మి కుటుంబ సభ్యులకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల రామకష్ణ 25వేల రూపాయలను కేటాయించారు. మేడం లక్ష్మి కుటుంబ సభ్యులకు గవర్నర్ సాయి సునీత స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐపీసీ ఎండూరి సురేష్, ఆర్ఎస్ అన్నం అశోక్, కూచిపూడి జెడ్ సి ఎండూరు జగన్మోహన్రావు, క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ వలివేటి లక్ష్మి తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

నేత్రదానంపై అవగాహన అవసరం : ఎంఎల్ఎ

మాట్లాడుతున్న బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రజలలో నేత్రదానం పట్ల విస్తతంగా అవగాహన కల్పించాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సూచించారు. సోమవారం అవనిగడ్డలోని ఎస్వీఎల్ క్రాంతి డిగ్రీ కళాశాలలో జాతీయ నేత్ర ధాన పక్షోత్సవాల సందర్భంగా విజయవాడ ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి వారిచే సుదర్శి మానవతా సేవా సంస్థ అవనిగడ్డ ప్రెస్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నేత్రదాన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ ప్రధానంగా నేత్రదానం పట్ల సమాజంలో ఉన్న అపోహలు తొలగించాలని కోరారు. తమ కుటుంబాల్లో పెద్దలు ఎవరైనా మరణిస్తే వారి నేత్రాల నుంచి కార్నియాలు దానం చేసి ఇద్దరు అందులకు చూపును ప్రసాదించాలని కోరారు. సుదర్శి మానవతా సేవా సంస్థ నిర్వాహకులు తలసిల రవి శేఖర్, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం, క్రాంతి విద్యాసంస్థల చైర్మన్ దు ట్టా ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు

తోట ఫరీద్ నేత్రదానం

అవనిగడ్డ పంచాయతీ పరిధిలోని మండలిపురంలో నివాసం ఉంటున్న తోట ఫరీద్ (58) అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కళ్ళను కుటుంబ సభ్యులు దానం చేశారు. సోమవారం ఎల్వి ప్రసాద్ ఆసుపత్రి నుంచి సాయి నేత్రాలు సేకరించారు.

మేయర్ అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ సమావేశం

ప్రజాశక్తి-విజయవాడ : అజిత్‌సింగ్‌నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియం సభ్యత్వ రుసుములు, నెలవారీ రుసుములు పెంచే ప్రతిపాదనను స్థాయి సంఘం సమావేశం ఆమోదించింది. ప్రస్తుతం వరకు పెద్దలకు సభ్యత్వ రుసుం జీరో ఉన్న దానిని రూ.500లు, అలాగే విద్యార్థులకు రూ. 300, నెల వారీ రుసుం పెద్దలకు ప్రస్తుతం ఉన్న రూ. 200లను రూ. 500, అలాగే విద్యార్థులకు రూ.100ల నుంచి 200లకు పెంచుతూ స్టాండింగ్ కమిటీ తీర్మానించింది. విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన అన్సారీపార్కు పార్కింగ్ ప్రదేశంలో పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్ట్ అంశం వాయిదా పడింది. స్థాయి సంఘం సాధారణ సమావేశం నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన సోమవారం జరిగింది. అజెండాలోని 21 అంశాల్లో పలు అంశాలు వాయిదాపడగా, మరికొన్ని అంశాలను ఆమోదించారు. నామమాత్రపు చర్చతోనే ఆయా అంశాల ఆమోదం పొందినట్లు సమాచారం. విఎంసి షాపుల లీజులు, పార్కింగ్ ప్రదేశాల్లో పార్కింగ్ ఫీజు వసూలు చేసే కాంట్రాక్ట్ అంశాలు వాయిదాపడ్డాయి. అన్సారీపార్కు పార్కింగ్ ప్రదేశంలో పార్కింగ్ ఫీజు ఏడాది పాటు వసూలు చేసే కాంట్రాక్ట్‌కు సంబంధించి ఈ ప్రొక్యూర్‌మెంట్‌లో రూ. 19.99 లక్షల మేర అత్యధికంగా మైలవరపు వీరబాబు అనే కాంట్రాక్టర్ ఆఫర్ చేశాడు. సదరు కాంట్రాక్టర్‌కు లీజుకిచ్చే అంశం వాయిదాపడింది. అలాగే న్యూకాళేశ్వరరావు జనరల్ మార్కెట్‌లో రెన్యువల్ చేయాల్సిన 121 షాపులకు సంబంధించిన అంశాన్ని వాయిదా వేశారు. కాళేశ్వరరావు జనరల్ మార్కెట్‌లోని షాపు నెంబర్ ఎ2, ఎబి, ఎ9 దగ్గర నుంచి ఎఫ్ఎఫ్ 127, ఎఫ్ఎఫ్ 129 షాపుల వరకు లీజు రెన్యువల్ అంశం వాయిదా వేశారు. ఈ సమావేశంలో సభ్యులతో పాటు అదనపు కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ ఇంజినీర్ శ్రీనాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న మేయర్ భాగ్యలక్ష్మి, సభ్యులు

బుడమేరు సమస్య పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

- ఏడాది పూర్తయినా నేటికీ అదే పరిస్థితి
- పాదయాత్ర ప్రారంభంలో

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబూరావు

ప్రజాశక్తి-విజయవాడ: బుడమేరు సమస్యకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ సిపిఎం నిర్వహిస్తున్న పాదయాత్ర కార్యక్రమానికి రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి తమ సంఘీభావాన్ని తెలపాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు కోరారు. బుడమేరుకు శాశ్వత నివారణ చర్యలు చేపట్టాలని కోరుతూ ఈ నెల 29వ వరకు జరిగే పాదయాత్రను సింగ్‌నగర్ 58వ డివిజన్‌లో సోమవారం బాబూరావు ప్రారంభించారు. పాదయాత్ర ద్వారా వీధి వీధికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. బుడమేరు వరద సాయం నేటికీ రాలేదని, మరలా వరదలు వస్తే తమ పరిస్థితి ఏమిటని, విద్యుత్ ధరలు పెరిగాయని, దొంగతనంగా స్మార్ట్‌మీటర్లు బిగించి వెళ్తున్నారని ప్రజలు వివరించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ బుడమేరు శాశ్వత నివారణ చర్యలు చేపట్టడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ నెల 30న శనివారం డాబాకొట్లు సెంటర్లలో సిపిఎం ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బుదమేరుకు వరద వచ్చి ఏడాది పూర్తయినా నివారణా చర్యలు శూన్యమన్నారు. పనులు పేపరు ప్రకటనలకే పరిమితమయ్యాయని విమర్శించారు. కొండపల్లి శాంతినగర్‌లో కట్టకు గండిపడితే దానిని పూడ్చడానికి రూ.30 కోట్లు కేటాయించి, గండిపడిన ప్రాంతంలో రక్షణ గోడ నిర్మించారని అన్నారు. అంతే తప్ప నివారణ చర్యల్లో భాగంగా ప్రాజెక్టు నివేదిక లేదని, కనీసంగా టెండర్ పిలవలేదని, పైసా నిధులు విడుదల చేయలేదని ధ్వజమెత్తారు. వరదలు సంభవించినప్పుడు బుడమేరు ఎలా ఉందో ఇప్పుడూ అదే స్థితిలో ఉందని విమర్శించారు. గత వారం కురిసిన వర్షాలకు రోడ్లపైకి, గుణదల చప్టాపైకి వర్షపునీరు వస్తే ప్రజలు భీతిల్లారని, మరలా వరదలు వస్తాయనే భయాందోళనతో ఇళ్లల్లో సామానులు ఖాళీ చేసి, కొందరు వేరే ప్రాంతాలకు కూడా వెళ్లిన పరిస్థితి ఉందని అన్నారు. బుడమేరు వరదల్లో నష్టపోయిన బాధిత ప్రజల్లో నేటికీ కొంత మందికి పరిహారం అందలేదని, పరిహారం మంజూరు కోసం జిల్లా కలెక్టర్ చుట్టూ తిరిగి ప్రజలకు కాళ్లరిగాయని అన్నారు. ఇప్పటికైనా బుడమేరు శాశ్వత నివారణ చర్యలు, పనులు పూర్తి చేయడానికి రూ.పది వేల కోట్లు నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. బుడమేరుకు సమాంతర కెనాల్ నిర్మాణంతో పాటు డైవర్షన్ ఛానల్, రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు, కార్యదర్శి వర్గ సభ్యులు కె.దుర్గారావు, నగర కమిటీ సభ్యులు ఎస్‌కె నిజాముద్దీన్, వై సుబ్బారావు, కృష్ణమూర్తి, నాయకులు విజయ తదితరులు పాల్గొన్నారు.

సింగ్‌నగర్‌లో చిరువ్యాపారితో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

బుడమేరు ముంపు బాధితుల గోడు

- షేక్ మౌలాలి బి ఇంటికి, షేక్ అక్బర్ బాషా రెండు మోటార్ వాహనాలకు పైసా సహాయం అందలేదు.
- ఆటో డ్రైవర్ నూకల శివప్రసాద్‌కు నో వెహికల్ గా నమోదు అయ్యిందనే సాకుతో నష్టపరిహారం అందించలేదు.
- సింహాద్రి శ్యాంసుందర్ సోదరులు కిరాణా, రైస్ షాపులలో రూ.10 లక్షల నష్టం జరగగా ఒకరికి రూ.25 వేలు మాత్రమే సహాయం అందించారు.
- సామాన్లు అమ్ముకునే చిరు వ్యాపారులకు రెండు లక్షల రూపాయలు చొప్పున నష్టపరిహారం జరిగినా సహాయం అందలేదు.
- మున్సిపల్ కార్మికురాలు వల్లెపు దుర్గ ఇల్లు మునిగిపోతే డ్యూటీకి వెళ్లలేదని ఏడు రోజులు వేతనం కోత పెట్టారు.
- ఓర్సు పద్మ ఇంటికి సహాయం అందలేదు. వేతనంలో కోత పెట్టారు.
- గుండాల గంగాధరరావు (చేతివత్తి, ఇస్త్రీ బండి)కు సహాయం అందలేదు.
- నల్లగట్ల కిషోర్‌బాబు ఇల్లు, రెండు వాహనాలకు కలిపి మూడు వేలు మాత్రమే సాయం అందింది.
- లక్ష్మీ ప్రసన్న నాలుగు కుట్టు మిషన్లతో జీవనం సాగిస్తున్నారు. రెండు మిషన్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. మరో రెండు మిషన్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఇంటికి, కుట్టు మిషన్లకు ఎటువంటి సహాయం అందలేదు. ప్రస్తుతం రెండు మిషన్లతోనే వృత్తి సాగిస్తున్నారు.
- ఉప్పునూతల మమత వారం రోజుల క్రితం వరద వస్తుందని ఆందోళనతో మధురానగర్‌లోని తల్లిదండ్రుల ఇంటికి తరలివెళ్లారు.

మట్టి వినాయకుడిని వాడదాం

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని కొత్తపేటలోని ఎస్‌కెపివివి హిందూ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కంచర్ల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని కాపాడుదాం – మట్టి గణపతి విగ్రహాలను పూజిద్దాం అనే నినాదంతో ఎనిమిదవ ఆంధ్ర ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్‌సిసి విద్యార్థులు అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని పాతబస్తీ వీధుల్లో సోమవారం సాయంత్రం నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించిన శ్రీనివాసరావు మాట్లాడుతూ మట్టి గణపతిని పూజించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించిన వారవుతారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఎన్సిసి అధికారి బి.బ్రహ్మేశ్వరరావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు జే.ఆనంద కుమార్, డాక్టర్ ఎస్.వెంకటేశ్వరావు, కుంచం శ్రీనివాస్, జి.పురుషోత్తం, ఎస్.శ్రీనివాసరావు, వి.అరుణకుమారి, కే.కృష్ణ పాల్గొన్నారు.

మందులపై పరిశోధనలు చేయాలి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ప్రపంచవ్యాప్తంగా ఔషధాల తయారీలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు మందులపై పరిశోధనలు చేయాలని అమెరికాలోని జార్జి మెసాక్ విశ్వవిద్యాలయం న్యూరో సైన్స్ అధిపతి డాక్టర్ మేడూరి రామకృష్ణ అన్నారు. విజయవాడలోని పిబి సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సోమవారం ఆయన మాలిక్యూల్ డాకింగ్, డ్రగ్ డిజైనింగ్ అంశాలపై అవగాహన తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఔషధతయారీ అనేది కంప్యూటర్ మోడలింగ్ పద్ధతులపై ఆధారపడదని, అయితే ఇటీవలి నూతన సాంకేతికతలైన క్వాంటం కంప్యూటింగ్, గ్రీన్ కెమిస్ట్రీ ఔషధరూపకల్పన భవిష్యత్తును పునర్ నిర్వచిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వి.బాబూరావు, ప్రిన్సిపాల్ డా. మేకా రమేష్, డీన్ ఆచార్య రాజేష్ సి.జంపాల, బోటనీ విభాగాధిపతి డా. పువ్వాడ శ్రీనివాసరావు, అధ్యాపకులు దాసరి శ్రావణి, పి.లలితప్రియాంక పాల్గొన్నారు.

డిటి రామచంద్రరాజుకు పురస్కారం

ప్రజాశక్తి-తిరువూరు: పౌరాణిక పద్య, సాంఘిక నాటకాల తోలుబొమ్మ లాట, సకల కళా ప్రదర్శనలలో తిరువూరుకు చెందిన రిటైర్డు డిప్యూటీ తహశీల్దార్ టి.రామచంద్రరాజు అత్యంత కళా నైపుణ్యాన్ని ప్రదర్శించినందుకు అక్షర వైభవ పురస్కారం, ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు. విజయవాడలోని కౌతా పూర్ణానందం కళావేదికలో ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ప్రదర్శనలు జరిగాయి. సకల కళాకారులు హాజరై తమ కళా రూపాలను ప్రదర్శించారు. తనతో పాటు మొత్తం వంద మంది కళాకారులను, అక్షర వైభవ పురస్కారం, ధ్రువీకరణ పత్రాలతో ఘనంగా సత్కరించినట్లు రామచంద్రరాజు తెలిపారు.

మైలవరం సర్పంచ్ చెక్ పవర్ రద్దు

ప్రజాశక్తి-మైలవరం: మైలవరం గ్రామ సర్పంచ్ గరికపాటి మంజుభార్గవి చెక్ పవర్ రద్దు అయ్యింది. ఈ మేరకు సోమవారం జిల్లా పంచాయతీ రాజ్ శాఖ నుండి ఉత్తర్వులు అందాయి. గ్రామ పంచాయతీలో గతంలో జరిగిన పనుల్లో అక్రమాలు జరిగాయని వార్డు మెంబర్ ఇచ్చిన ఫిర్యాదులు దష్ట్యా సర్పంచ్ చెక్ పవర్ ను రద్దు చేశారు.పంచాయతీ కి సంబంధించిన పూర్తి అధికారాలన్ని డిఎల్ పిఓ చూడనున్నారు. ఇదిలా ఉండగా గత ప్రభుత్వహయాంలో సర్పంచ్ గా ఎన్నికైన మంజు భార్గవి 2024 ఎన్నికల అనంతరం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెదేపాలో చేరారు. అధికార పక్షంలో ఉండి కూడా చెక్ పవర్ రద్దు కావడం పట్ల పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

ఎరువుల దుకాణంలో తనిఖీలు

ప్రజాశక్తి-మైలవరం: మైలవరంలోని పలు ఎరువుల దుకాణాలను రెవెన్యూ, వ్యవసాయ, పోలీస్ అధికారులు సోమవారం తనిఖీలు చేశారు. ఈపాస్‌లో ఎరువుల నిల్వలు, గోడౌన్లలో నిల్వలను పరిశీలించారు. అనంతరం తాసిల్దార్ అబ్దుల్ దరియా, ఏడిఏ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి ఎరువుల షాపులలో స్టాక్ బోర్డులను ప్రదర్శించాలన్నారు. ఎంఆర్పి ధరలకే ఎరువులను అమ్మాలని అధికంగా అమ్మినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. రెండవ దఫా ఎరువులు వేసే రైతులు నానో యూరియా, నానో డిఎపిలను వాడాలని సూచించారు. నానో ఎరువులపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఏఓ సంధ్యారాణి, ఏఎస్ఐ సర్వేశ్వరరావు పాల్గొన్నారు.

సహకార సంఘాల ద్వారా ఎరువులు అందజేయాలి

ఎపి రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వి.ఆంజనేయులు

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆంజనేయులు

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్‌టిఆర్ జిల్లాలో యూరియా, డిఎపి, ఇతర పలు రకాల ఎరువులను ఎటువంటి నిబంధనలు విధించకుండా ప్రభుత్వ సహకార సంఘాల ద్వారా రైతులకు సరఫరా చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పివి ఆంజనేయులు కోరారు. ఈ మేరకు పిజిఆర్ఎస్ కార్యక్రమంలో సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశకు రైతు సంఘం తరుపున ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా ఎరువులను సరఫరా చేయడంతో పాటు నానా ఎరువులను ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో వ్యవసాయ పనులు సాగుతున్నాయని, వరి పంటలకు సీజన్లో డిఎపి వేయడం అత్యవసరమైనదన్నారు. నారుమళ్ళు, నాట్లు వేస్తున్న నేపథ్యంలో యూరియా అవసరం ఉందన్నారు. అయితే యూరియా, డిఎపి ఈ రెండు ఎరువులు నల్లబజార్‌కు చేరాయని అన్నారు. సహకార సంఘాలకు అరకొరగా సరఫరా ఉండటంతో రైతులు గత కొన్ని వారాలుగా ఎరువుల కోసం పడిగాపులు కాస్తున్నారని అన్నారు. ఈ ఏడాది వర్షాలు ఆలస్యమై ఆయా ప్రాంతాల రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. మరో పక్క గత ఏడాది పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక అప్పులపాలై ఇబ్బందులు పడుతున్న రైతాంగానికి ఎరువలు బ్లాక్ లో కొనాల్సిన దుస్థితి రావడం గోరుచుట్టుపై రోకటిపోటులా మారిందన్నారు. ఈ పరిస్థితుల్లో జిల్లాకు అవసరమైన ఎరువులను సరఫరా చేసి, రైతులను ఆదుకోవాలని, బ్లాక్ మార్కెట్ చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-మైలవరం: వెల్వడం సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి తోలుకోడు ఫీడర్ ట్రీ కటింగ్, విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని అసిస్టెంట్ ఇంజనీర్ గణపవరం సి హెచ్.రామ్మోహన్రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపియడం జరుగుతుందని వినియోగదారులందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

పెనుగొలనుకు బస్సు సర్వీసు

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-తిరువూరు: అంతర్ రాష్ట్ర బస్ సర్వీసుల మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏది అని ప్రజాశక్తి మినీ ఎడిషన్‌లో వెలువడిన కథనానికి ఏపీఎస్ ఆర్టీసీ తిరువూరు డిపో అధికారులు స్పందించారు. తిరువూరు నుండి గంపలగూడెం మండలం పెనుగొలను గ్రామం వరకు బస్సు సర్వీసులను మంగళవారం నుండి నడుపుతున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. తిరువూరు నుండి మధిర బోర్డుతో వెళ్తున్న బస్సులో ఉచిత ప్రయాణం మహిళలకు ప్రభుత్వం అంతర్రాష్ట్ర సర్వీస్ పేరుతో వర్తింప చేయలేదు. అంతర్రాష్ట్ర సర్వీ సులో కూడా ఉచిత ప్రయాణం కల్పించాలని సిపిఎం, మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలు కూడా ఆందోళన చేశారు. దీంతో స్పందించిన ఆర్టీసీ అధికారులు తిరువూరు నుండి 26 కిలో మీటర్ల వరకు దూరంలో ఉన్న పెనుగొలను గ్రామం వరకు ప్రతిరోజు 30 నిమిషాలకు ఒక సారి తిరువూరు నుండి బస్ సర్వీస్ నడుపుతున్నట్లు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.